జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 2 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com




## డిజిటల్ అరెస్టు కేసుల్ని దర్యాప్తు చేయండి

- సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు
- అవినీతి కోణంలోనూ స్వేచ్ఛగా దర్యాప్తు చేపట్టవచ్చు
- సైబర్ నేరగాళ్లకు చెందిన మ్యూల్ అకౌంట్ల అంశంలో బ్యాంకుల పాత్రను కూడా ప్రశ్నించేందుకు సీబీఐకి కోర్టు అధికారాలు జారీ



## పార్లమెంటరీ మర్యాదలను 11 ఏళ్లుగా తుంగలో తొక్కారు..

- మోదీ వ్యాఖ్యలపై ఖర్గే
- గత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు హడావిడిగా ఆమోదించారు
- కొన్ని బిల్లులు కేవలం 15 నిమిషాల్లో ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించారు
- మణిపూర్ వంటి కీలక అంశాలపై విపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేంతవరకూ ప్రభుత్వం మౌనంగానే ఉండిపోయింది





## త్వరలో నంది అవార్డులు !

- సినిమా షూటింగ్‌లకు దేశంలోనే ఏపీ అనుకూలం
- ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరిస్తాం
- ముంబయిలో జరుగుతున్న సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్‌లో ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి**

త్వరలో నంది అవార్డులు ఇస్తామని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని ఈ క్రమంలో ఏపీ సినిమాటోగ్రఫీకి కొత్త శకం ఆరంభమైందని ముంబయి జుహూలోని జేడబ్ల్యూ - మిగతా3లో


## విధ్వంసమైన రాష్ట్రాన్ని
# పునర్నిర్మిస్తున్నాం



- విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నాం
- సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చాం
- ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారు.
- గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదు
- "ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది
- మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం

**నల్లమాడు**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునః నిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని తెలిపారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు గోపీనాథపట్నంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. గుడ్ల నాగలక్ష్మి అనే మహిళకు పింఛను అందజేశారు. అనంతరం నల్లమాడులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని - మిగతా3లో



## ఇక్కడ డ్రామాలొద్దు

- బాధ నుంచి బయటకు రండి
- ప్రతిపక్షాలకు ప్రధాని కీలక సూచన
- వికసిత్ భారత్ లక్ష్యంగా తాము ముందుకెళ్తున్నాం
- తమ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమే
- ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి
- చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి



## ప్రాణాలు పోతుంటే చర్యలు తీసుకోరా?

- గాలి నాణ్యత కారణంగా లక్షల సంఖ్యలో ప్రజలు అనారోగ్యానికి గురవుతుంటే సుప్రీంకోర్టు చూస్తూ ఉండాలా
- పంట వ్యర్థాల కాల్చివేత ఒక్కటే ఈ సమస్యకు కారణం కాదని అది కేవలం ఇందులో ఒక భాగమే
- ఈ సమస్యకు కారణమైతే కోవిడ్-19 సమయంలో మనం ఆకాశంలోని నక్షత్రాలను చూడగలిగేవారిమా?
- ఢిల్లీ వాతావరణ కాలుష్యం కేవలం పంట వ్యర్థాల వల్ల ఏర్పడింది కాదు
- దీనిని నిర్మూలించడానికి మీరు తీసుకున్న చర్యలేంటో చూపండి".

## బాధితులకు మంత్రి లోకేష్ భరోసా


### టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో అర్జీల స్వీకరణ



**మంగళగిరి**

గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు. దేవాదాయ శాఖ కింద రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు, శతి, తాళం వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత నాయిబ్రాహ్మణ హక్కుల పరిరక్షణ సేవ, సంక్షేమ, జాతి ప్రక్షాళన సమితి ప్రతినిధులు - మిగతా3లో

# పండుగల సీజన్ వస్తోంది



- ప్రైవేటు ఆలయాలపై దృష్టి సారించాలి
- రద్దీపై ముందుగా తెలిపి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి
- అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశం

**అమరావతి**

రాష్ట్రంలోని ప్రైవేటు ఆలయాలు, అందులో భక్తుల రద్దీ పట్ల అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో ఆ సంస్థ కార్యకలాపాలు, పీపుల్స్ పర్సెప్షన్‌పై ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోబోయే రోజుల్లో వరుసగా పండగలు, ప్రత్యేక పర్వదినాలు వస్తున్నాయి, కాబట్టి అన్ని ఆలయాల్లోనూ భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని చెప్పారు. జిల్లాలో అధికారులు తమ తమ పరిధిలో ఉన్న ప్రైవేటు ఆలయాల పర్యవేక్షణపైన కూడా దష్టి సారించాలన్నారు. ప్రైవేటు ఆలయాల నిర్వాహకుల నుంచి పండుగలు, పర్వదినాల సమయంలో ఆయా ఆలయాలకు ఎంత మంది భక్తులు రావచ్చు, రద్దీ నియంత్రణకు - మిగతా3లో

## ఆర్‌బీఐ సమావేశం ఎఫెక్ట్... స్వల్ప నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




- ఆర్‌బీఐ సమావేశం ముందు ఇన్వెస్టర్ల అప్రమత్తత
- స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ
- హెవీవెయిట్ షేర్లలో లాభాల స్వీకరణ ప్రభావం
- నవంబర్ అమ్మకాలతో రాణించిన ఆటోమొబైల్ రంగం
- బ్యాంకింగ్, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

## సిద్దరామయ్య నివాసంలో బ్రేక్ ఫాస్ట్ చర్చ ఎందుకు జరిగిందంటే

- డీకే శివకుమార్ కీలక వ్యాఖ్య
- మీడియా ఒత్తిడి కారణంగానే బ్రేక్ ఫాస్ట్ చర్చ జరిగిందని వెల్లడి
- సిద్దరామయ్య, తాను సోదరుల్లా కలిసి పని చేస్తున్నామన్న ఉప ముఖ్యమంత్రి
- కర్ణాటక కాంగ్రెస్‌లో గ్రూపులు అంటూ ఏవీ లేవని స్పష్టీకరణ



## ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వలన ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించ వచ్చును

:- వైద్యాధికారి లావణ్య




**చిలమత్తూరు డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)** ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా చిలమత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ లావణ్య మరియు చైతన్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది అవగాహన సభతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య మాట్లాడుతూ హెచ్. ఐ.వి సోకిన వారికి రోగనిరోధక శక్తి పెరిగితే జీవిత ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు. కలుషిత రక్త మార్పిడి, విచ్చలవిడి శృంగారం, తల్లి నుండి శిశువుకి సంక్రమణ వంటి మార్గాల ద్వారా వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ముందస్తు జాగ్రత్తలు, అవగాహనతోనే ఈ వ్యాధిని నివారించవచ్చని అన్నారు.ఎయిడ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం వివిధ ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతున్నదని, ప్రజలు కూడా వ్యక్తిగత బాధ్యతగా ఆరోగ్య జాగ్రత్తలపై శ్రద్ధ పెంచితే ఎయిడ్స్ రహిత భారత్ సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ రోజా, సి.హెచ్.ఓ.జయచంద్ర కుమార్, చైతన్య స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పీ.డీ. గంగిరెడ్డి, పీ.ఎం. తిప్పేస్వామి, నవీన్ కుమార్, సన్నిరమ్మ, నాగమణి, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రామిశెట్టి నాని ఆధ్వర్యంలో ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని కలిసిన వైసీపీ శ్రేణులు




**కాకినాడ జిల్లా డిసెంబరు 01( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.సోమవారం ప్రత్తిపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి నాని ఆధ్వర్యంలో ప్రత్తిపాడు మండలంలో ఉన్న వెంకటనగరం,తోటపల్లి గ్రామాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు కిర్లంపూడి ముద్రగడ నివాసంలో ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి గిరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలింబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా,రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గిరిబాబును కలిసిన వారిలో మాజీ సర్పంచ్ కోరాపు గంగరాజు,ముప్పిడి నూకరాజు,ఏనుగు మరిడియ్య,యెనుముల దొరబాబు,సింహాద్రి కుమార్ బాబు,అనిశెట్టి వీరబాబు,నాగం శివరామకృష్ణ,సింహాద్రి రామన్నదొర, సింహాద్రి గొల్లబాబు,తోట నాగేశ్వరావు,సింహాద్రి సాయి, మలిరెడ్డి నాగేంద్ర,మలిరెడ్డి బాబి,కాబోజు మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**చిలమత్తూరు, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)** హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం దేమకేతేపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద మరియు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ సకాలంలో అందించేందుకు గ్రామ స్థాయిలో అధికారులు, నాయకులు సమన్వయంతో ముందుకు వచ్చారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ హరిప్రియ, రామలక్ష్మమ్మ, తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఏ. అంజినప్ప, దేమకేతేపల్లి యూనిట్ ఇంచార్జ్ డి.ఏ. వేణుగోపాల్, బూత్ కన్వీనర్ శంకర్, నాయకులు గోపీనాథ్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. గ్రామ ప్రజలు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని అభినందిస్తూ, పేదల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు నిరంతరంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## నూతన ఎం.పి.డి.ఓ గారిని కలిసిన బిజెపి నాయకులు



**చిలమత్తూరు డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)** చిలమత్తూరు మండలం ఎం. పి.డి.ఓ గా బాధ్యతలు చేపట్టిన శ్రీహరికృష్ణ బాలాజీని మండల బిజెపి నాయకులు మర్యాద పూర్వకముగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ హరి ప్రసాద్, జిల్లా కార్య వర్గ సభ్యులు ఎస్. లక్ష్మి నారాయణ, రామ లక్ష్మమ్మ, డి. వెంకట్, వి. సురేంద్ర, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగల జాడ లోకేషన్ సిసిఎస్ ఆపరేషన్ సక్సెస్

బాధితులకు న్యాయం దొంగల ముఠాకు పోలీసులు బ్రేక్

టెక్నికల్ సర్వైలెన్స్‌తో దొంగల ముఠాను పట్టుకున్న గుంటూరు జిల్లా పోలీస్

సిసిఎస్ బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



**గుంటూరు డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఇంటి దొంగతనాలకు పాల్పడు తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను, వారి వద్ద దొంగసొత్తు కొనుగోలు చేస్తున్న వ్యక్తిని సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం నాలుగు కేసుల్లో దొంగిలించిన రూ.26.50 లక్షల విలువైన 227 గ్రాముల బంగారం, 182 గ్రాముల వెండి ఆభరణాలు రికవరీ చేసినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. గత నెల 8వ తేదీన లాలాపేట సంపత్‌నగర్ ప్రాంతంలో జరిగిన ఇంటిదొంగతనాన్ని దర్యాప్తు చేయమని సిసిఎస్ డిఎస్పీ మధుసూదన్‌రావుకు ఆదేశాలు జారీ చేయడంతో, లాలాపేట సీఐ శివప్రసాద్ సహకారంతో ప్రత్యేక బృందం ఏర్పాటుచేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో చిల్లర సురేష్ (గుంటూరు), కాజా నాగవీర భాస్కరరావు (విజయవాడ) అనే ఇద్దరు దొంగలు లాలాపేట, నగరంపాలెం, పట్టాభిపురం స్టేషన్ల పరిధిలో నాలుగు దొంగతనాలకు పాల్పడినట్లు బయటపడింది. ఉదయం లాలాపేట మార్కెట్ వద్ద సంచరిస్తుండగా నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాలను ఒప్పుకున్నారు. దొంగలు పగటి సమయంలో తాళాలు వేసిన ఇళ్లు గుర్తించి, ఇనుపరాడ్‌తో తాళం పగలగొట్టి 10 నిమిషాల్లో బీరువా ఖాళీ చేసి పారిపోయే విధానాన్ని అనుసరించేవారని ఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడు సురేష్‌పై గుంటూరు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణల్లో కలిపి 78 పైగా కేసులు నమోదై ఉండటంతో, జిల్లా పోలీసులు గుర్తించిన టాప్10 దొంగల జాబితాలో మొదటివాడిగా ఉన్నాడు. నిందితులకు సహకరించి దొంగసొత్తు కొనుగోలు చేసిన లంకా రాజేష్‌ను కూడా అరెస్ట్ చేశారు. ఈ కేసుల ఛేదనలో విశేష పాత్ర పోషించిన సిసిఎస్ డిఎస్పీ మధుసూదన్‌రావు, సీఐ కిషోర్, లాలాపేట సీఐ శివప్రసాద్, ఎస్సై రాములు, హెడ్ కానిస్టేబుళ్లు పీటర్ రాజు, కృష్ణప్రసాద్, శ్రీనివాసరావులను ఎస్పీ ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

## గ్రామీణుల కళ్లకు శ్రీరామ రక్ష.. విపిఆర్ నేత్ర...

- ఉదయగిరి మండలానికి చేరుకున్న విపిఆర్ నేత్ర సేవలు..!
- వరికుంటపాడు మండలంలో అన్ని పంచాయతీల్లో సేవలు అందించిన బస్సు...
- మండలంలో 5257 మందికి కంటి పరీక్షలు చేసిన సిబ్బంది..



**వరికుంటపాడు డిసెంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)**పేదల సేవే పరమావధిగా కనుచూపు కరవైన కళ్లలో వెలుగులు నింపే గొప్ప ఉద్దేశంతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన విపిఆర్ నేత్ర, సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. నవంబర్ 3న వరికుంటపాడు మండలంలో ప్రారంభమైన ఈ కంటి పరీక్షలు మండలంలోని అన్ని పంచాయతీలు పూర్తి చేసుకుని ఉదయగిరి మండలానికి చేరుకున్నాయి. వరికుంటపాడు మండలంలో మొత్తం 24 పంచాయతీలు ఉండగా 24 పంచాయతీల్లో మొత్తం 5257 మంది ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 2845 మందికి విపిఆర్ నేత్ర సిబ్బంది కంటి అద్దాలు ఉచితంగా అందజేశారు. మొత్తం పరీక్షలు చేయించుకున్న వారిలో ఇది 54 శాతం కావడం విశేషం. వరికుంటపాడు పంచాయతీలో విపిఆర్ నేత్ర సేవలు విజయవంతం కావడంలో స్థానిక నాయకుల సేవలు మరువలేనివి. సోమవారం ఉదయగిరి మండలంలోకి విపిఆర్ నేత్ర సేవలు.. అందుబాటులోకి వచ్చాయి. సోమవారం మండలంలోని గండిపాలెం పంచాయితీలో అడుగు పెట్టిన విపిఆర్ నేత్ర, బస్సుకు మండల పార్టీ కన్వీనర్ బయ్యన్న, మాజీ జడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో విపిఆర్ నేత్ర సేవలు జరిగాయి. పంచాయతీలో 218 మంది కంటి పరీక్షలు చేయించుకోగా.. 121 మందికి కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో వరికుంటపాడు జడ్పీటీసీ నాగేంద్ర, ఐటీడీపీ సాయి, తెలుగు యువత శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.మంగళవారం వెంగళ రావు నగర్ పంచాయతీలో విపిఆర్ నేత్ర బస్సు ప్రజలకు అందుబాటులోకి ఉండనుంది. స్థానిక ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

## వివక్ష తొలగితేనే ఎయిడ్స్ నియంత్రణ:

జూనియర్ సివిల్ సెషన్ కోర్ట్ జడ్జి ఎస్ ఎన్ టి మంజుల

ప్రగతి మైత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ




**గుంతకల్లు ప్రజా జ్యోతి డిసెంబర్ 1:** ఎయిడ్స్ అనేది చాపకింద నీరులా విస్తరిస్తున్న ప్రమాదకరమైన వ్యాధి అయితే తగిన అవగాహన ఉంటే దాన్ని నియంత్రించడం సాధ్యమవుతుందని జూనియర్ సివిల్ సెషన్ కోర్ట్ జడ్జి ఎస్ ఎన్ టి మంజుల మరియు ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ జయవర్ధన్ రెడ్డి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ వారి సూచనల మేరకు ప్రగతి మైత్రి మహిళా సంఘం, ఏరియా హాస్పిటల్ మరియు మండల లీగల్ అథారిటీ గుంతకల్లు ఆధ్వర్యం లో సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ ర్యాలీ కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమము ను ఏరియా ఆస్పత్రి నందు గుంతకల్లు జూనియర్ సివిల్ సెషన్ కోర్ట్ జడ్జి ఎస్ఎంటి మంజుల మరియు ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ జయవర్ధన్ రెడ్డి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ ఏరియా హాస్పిటల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కొనసాగించి అక్కడ మానవ హారం తో హెచ్ఐవి నివారణకు అందరు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేసి,పెద్ద ఎత్తున హెచ్ఐవి పై అవగాహన కలిగించే నినాదా లు చేస్తూ ర్యాలీ నీ తిరిగి హాస్పిటల్ వరకు కొనసాగిం చడం జరిగింది.హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం తో పాటు హెచ్.ఐ.వి. కేవలం 4 రకాలుగా వస్తుందని1. సురక్షతంకానీ లైంగిక సంబంధాలు.2. కలుషిత సూదులు ,సిరంజీలు వాడటం.3. కలుషిత రక్త మార్పిడి.4. హెచ్.ఐ.వి. సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని తెలపడము జరిగింది.అలాగే హెచ్.ఐ.వి. వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రతలు మరియు, హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణీ స్త్రీల నుండి పుట్టబో యే బిడ్డలకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించా రు.యువతకు హెచ్.ఐ.వి గురించి అవగాహన లేకపోవ డం సామాజిక మాధ్యమాలు, చెడు సహవాసాల కారణంగా హెచ్.ఐ.వి కి ఎలా గురి అవు తారు అనే విషయాల పై అవగాహన కల్పించి,హెచ్. ఐ.వి సోకిన వ్యక్తిని వివక్షకు గురిచేయరాదని, హెచ్.ఐ.వి పరీక్షలు ప్రతి ప్రభుత్వ ఆస్పత్రి లో ఉచితంగా చేస్తారని, హెచ్. ఐ.వి సోకిన ప్రతి వ్యక్తికి ఏ. ఆర్.టి సెంటరులో ఉచితంగా మందులు ఇస్తారని, వాటి ద్వారా వారియొక్క జీవిత కాలాన్ని పొడిగించుకునే వీలుందని, అలాగే హెచ్ఐవి రక్షణ చట్టం 2017,1097 టోల్ ఫ్రీ కి కాల్ చేసి హెచ్ఐవి పై సందేహాలు నివృత్తి చేసుకోవ చ్చని వక్తలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రగతి మైత్రి మహిళా సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ నూర్జహాన్, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, ప్రెసిడెంట్ కమల మరియు సిబ్బంది, ఏరియా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ తస్లింబేగం,డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, హాస్పిటల్ సిబ్బంది,జిల్లా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్, ఐసిటిసి కౌన్సిలర్ ప్రసాద్, పి పి టి సి కౌన్సిలర్ సుమలత, ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్, ఎల్ ఏ సి స్టాఫ్ నర్స్ రాజమ్మ, ఆశా వర్కర్స్, కోర్ట్ సూపరిండెంట్, స్టాఫ్,మండల లీగల్ అథారిటీ సీనియర్ అడ్వకేట్ నాగాశేషు, ఖాజుద్దీన్,తిమ్మప్ప, చంద్రశేఖర్, రమేష్,లీగల్ సర్వీసు మెంబర్ పవన్, పద్మావతి నర్సింగ్ కాలేజ్ విద్యార్థి, విద్యార్థినులు, హెచ్ఐవి బాధితులు, ప్రజలు పాల్గొన్నారు.అలాగే ప్రగతి మైత్రి మహిళా సంఘం సభ్యులు 70 మంది హెచ్ఐవి బాధితులు తొ కలిసి సహపంక్తి భోజనము చేయడం మరియు దాతలైన ఆ నలుగురు సేవా సమితి మరియు గుంతకల్లు శాసనసభ్యులు సహకారం తో హెచ్ఐవి బాధితులు లకు న్యూట్రిషన్ పంపిణీ కార్యక్రమ ము నిర్వహించడం జరిగింది.

## డోన్ లో పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల



**ప్రజా జ్యోతి న్యూస్ డోన్** పట్టణంలోని 8వ సచివాలయం కొండపేట ప్రాంతం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం సోమవారం డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి, ప్రజలతో మమేకమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని తెలిపారు .ప్రతి పింఛన్ మీ భరోసా,ప్రతి రూపాయి మీ అండ,అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కేశన్న గౌడ్, రాఘవేంద్ర గౌడ్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, హరికిషన్ మరియు టీ డి పి నాయకులు కార్యకర్తలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.

## గడప వద్దకే లబ్దిదారులకు ఫించన్లు అందజేత

- ఇంటింటా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** అర్హతే ప్రామాణికంగా నేరుగా లబ్ధిదారుల గడప వద్దకే ఫించన్లు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని టి.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు అన్నారు. పొందూరు మండలం కేశవదాసుపురం లో పండుగ వాతావరణంలో ఇంటింటా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాడు నారాయణ రావు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే లబ్ధిదారులకు పెంచిన పింఛన్లు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఫించన్లు పెంచేందుకు ఐదేళ్ల పట్టిందని అందుకు భిన్నంగా ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే పెంచిన ఫించన్లు అందించే దిశగా చర్యలు తీసుకోవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ మాజీ సర్పంచ్ గాడు అనురాధ , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెలాఖరులోపు వడ్డీ లేని పన్నులు చెల్లించవచ్చు

- మున్సిపల్ కమిషనర్

**డిసెంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఈ నెలాఖరు లోపు వడ్డీ లేకుండా పన్నులు చెల్లించవచ్చు కావున పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించండి అని వై. రంగస్వామి కమీషనర్,మైదుకూరు పురపాలక సంఘం తెలియజేశారు. ఈ నెలాఖరు లోపు పన్నులు చెల్లించినట్లతే వడ్డీ లేకుండా పన్నులు చెల్లించవచ్చు. పన్నులు వసూలు చేయు సిబ్బంది కూడా ఈ నెల ఆఖరు లోపు వడ్డీ లేకుండా పన్నులు చెల్లించవచ్చు అనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్ తరువాత నుండి వడ్డీతో చెల్లించ వలసి వుంటుంది కావున పన్ను బకాయిదారులందరు కూడా అన్నీ రకాల పన్నులు ఈ నెలాఖరు లోగా తప్పక చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించండి. అన్ని సచివాలయాలలో పన్నుల వసూళు కొరకు కౌంటర్లు ఏర్పాటు చేయడము జరిగింది. అంతే కాకుండా ఆన్లైన్ మరియు ఫోన్ పే ద్వారా కూడా చెల్లించవచ్చు.

## మట్టిలో మాణిక్యం మానస 10వ తరగతి విద్యార్థినికి రాష్ట్ర స్థాయి అవార్డు



**చిలమత్తూరు డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)** ఎస్.జి.ఎఫ్ పెన్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరిసిన మాణిక్యం మానస చిలమత్తూరు మండలానికి చెందిన యువ క్రీడా ప్రతిభ ఎ.మానస రాష్ట్ర స్థాయిలో మరో గర్వకారణ ఘనతను సాధించింది. ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో 10వ తరగతి చదువుతున్న మానస అద్భుత ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం సాధించింది. పాఠశాల స్థాయి పోటీల్లోనే తన ప్రతిభను నిరూపించిన మానస, కఠినమైన పోటీదారులను ఎదుర్కొంటూ రాష్ట్ర స్థాయి వేదికపై తన సామర్థ్యాన్ని మరింత మెరిపించింది. ఫెన్సింగ్ క్రీడలో అవసరమైన పట్టుదల, క్రమశిక్షణ, వేగం, ప్రతిస్పందన వంటి అంశాల్లో ఆమె చూపిన నైపుణ్యం జడ్జిలను కూడా ఆకట్టుకుంది. మానస విజయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆమె భవిష్యత్తు పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో నిలదొక్కుకునేందుకు అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం అందించేందుకు పాఠశాల యాజమాన్యం సన్నద్ధమై ఉందని తెలిపారు. రాష్ట్ర స్థాయి వేదికపై మానస సాధించిన ఈ విజయంతో ఆమె తన గ్రామానికి, పాఠశాలకు గౌరవం తీసుకురావడమే కాకుండా ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది. క్రీడా రంగంలో ఎదగాలనుకునే యువతకు మానస విజయం ఒక ఆదర్శంగా నిలుస్తోంది.

## అర్ధరాత్రి లోలుగు వద్ద ట్రావెల్ బస్సు ,వ్యాన్ ఢీ

- తీవ్ర గాయాలపాలైన వ్యాన్ డ్రైవర్



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** మండలం లో లుగు గ్రామం వద్ద ఆదివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పొందూరు నుండి చిలకపాలెం వైపు వెళ్తున్న ట్రావెల్ బస్సు చిలకపాలెం నుండి పొందూరు వైపు వెళ్తున్న ఐచర్ వ్యాన్ ను ఢీ కొట్టింది. దీంతో ఇరు వాహనాల ముందు భాగాలు నుజ్జునుజ్జయయ్యాయి. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ తీవ్ర గాయాలపాలయ్యాడు. బస్సులో ప్రయాణిస్తున్నవారెవరికి ఎటువంటి గాయాలు కాకపోవడం ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులకు సమాచారం అందజేయడం తో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో పాటు సహాయ చర్యలు చేపట్టారు. గాయపడిన వ్యాన్ డ్రైవర్ ను 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు.

# రాయలసీమ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**బద్వేల్ డిసెంబరు 1 (ప్రజా జ్యోతి న్యూస్)** రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిసెంబర్ 6, 7 (శని, ఆది వారాలలో) జరుగుతున్న 9వ రాష్ట్ర మహాసభలు వేదిక కాబోతున్నాయని ఇందుకు జిల్లాలలోని ప్రజానికమంతా పాల్గొని జయప్రదం చేయాలని , సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక భగత్ సింగ్ నగర్ లోని ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం తో పాటు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మహాసభలకు సిపిఐ ఎంఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి దింపాకర్ భట్టాచార్య , సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్లమెంట్ సభ్యులు సుధామ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని కడప నగరంలో జరిగే ర్యాలీ ,బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటయి 17 నెలలైనా కడపకు ముచ్చటగా మూడోసారి వచ్చిపోయారని ఆయన రాక వల్ల కడపకు గాని రాయలసీమ జిల్లాలకు గాని ఒరిగిందేమిటని ప్రశ్నించారు. వచ్చిన ప్రతిసారి ఏదో ఒక హామీ ఇవ్వడం ఆ తర్వాత దాని గాలికి వదిలేయడం దీనికోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. కడపలో 9 నెలల క్రిందట మహానాడు జరిపి పూర్తి అవుతుందని ఈ మహానాడులో లక్షలాదిమంది ప్రజల సమక్షంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పది రోజులలో కడప ఉక్కు ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని ఆరోజు చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. ఉక్కు పరిశ్రమ శిలా పథకాల పరిశ్రమగా మారిపోయిందని తప్ప దానివల్ల కడప ప్రజలకు రాయలసీమ ప్రజలకు ఎటువంటి లాభము చేకూర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంపాదన సృష్టిస్తామని వాగ్దానం చేసి అధికార పీఠం చేదకిచ్చుకున్న




తర్వాత బడుగు,బలహీన వర్గాలు ఎస్సీలు, ఎస్టీలు వాళ్ల సంక్షేమ పథకాలను ఆపేసి సంపదను సృష్టిస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 10 మెడికల్ కళాశాలను ప్రైవేటు యాజమాన్యంతో నడుపుట కు పూనుకొని అందులో భాగంగా రాయలసీమలో ఉన్న నాలుగు మెడికల్ కాలేజీలను మొదటి దశలోనే ప్రైవేట్ పరం చేయడానికి చంద్రబాబు నాయుడు గారికి మనసు ఎలా వచ్చిందని వారు అన్నారు. విభజన చట్టంలోని హామీల ప్రకారం 2014లో ఆరోజు జరిగిన ఒప్పందం ప్రకారం రాయల సీమకు ప్రత్యేక ప్యాకేజీ కడప జిల్లా ఒక సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పి పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ రకంగా ఆర్థిక వనరులను పెంచుతామని చెప్పి ఈరోజుటికి కూడా వాటిని అమలు చేయకపోగా మరో రకంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ప్రైవేట్ పరం చేయడానికి ఎలా మనసు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. సంపదను సృష్టించడం అంటే ఇదేనా అని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాయలసీమకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆ తర్వాత రాయలసీమ సమగ్రాభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ 17 నెలల సంవత్సరాల కాలంలో ప్రతిపక్ష పార్టీలపైన కక్ష సాధింపు చర్యలలో భాగంగా అక్రమంగా కేసులు పెట్టడం, పోలీస్ స్టేషన్లకు పంపడం, రిమాండ్ కు తరలించడం ఆ రకంగా మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందుల పాలు చేయడానికి సమయం సరిపెట్టారని వారు ఎద్దేవా చేశారు. ఎస్సీ, ఎస్టీ ఈ రెండు కార్పొరేషన్ నిధుల ద్వారా ఆ కులాలకు రావలసిన లోన్లు ఆగిపోయాయని పేద బడుగు బలహీన వర్గాల వైద్యం కోసం ఆసుపత్రికి వెళితే అక్కడ ఆరోగ్యశ్రీ కనుమరుగైపోయిందని ఇలాంటివి చాలా చంద్రబాబు నాయుడు హయాంలోనే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవారికి అందాల్సిన అన్ని సదుపాయాలను గాలికి వదిలేసి ఏ ముఖం పెట్టుకొని మళ్లీ మీరు కడపకు వస్తున్నారని ఇందుకు మీరు సమాధానం చెప్పాలని చంద్రబాబు నాయుడు గారిని సూటిగా ప్రశ్నించారు. మహిళా అనే సానుభూతితో కడపలో ఎమ్మెల్యేగా గెలిచిన స్థానిక శాసనసభ్యులు మాధవి రెడ్డి అనేక విమర్శలు ఎదుర్కొంటున్నారని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ప్రజల్లో చాలా చులకన భావన ఏర్పడిందని ఆయన తెలిపారు. ఇదే కొనసాగితే 2029 ఎన్నికలలో కడప తో పాటు రాయలసీమ జిల్లాలలో టిడిపి ప్రభుత్వానికి ప్రజలు గట్టి బుద్ధి చెప్తారని వారు హెచ్చరిక చేశారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 6 ,7 కడప నగరంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలలో కడప రాయలసీమ అభివృద్ధిపై ఈ జిల్లాల నిధులు రాబట్టే దానికోసం ఒక అజెండాను రూపొందించి భవిష్యత్తు పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ ,చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు కే .జకరయ్య, ,ఏరియా కమిటీ సభ్యులు కే. బాబు, విజయరావ్, నారాయణ, చంద్రపాల్, మహబూబ్ బాషా, శివరాం , తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకపల్లెకు ప్రత్యేక పంచాయతీ హోదా కల్పించాలి

**సిపిఐ డిమాండ్**

**జీ.ఓ 97 ప్రకారం హోదా ఇవ్వాలని ఎంపీడీఓ కు వినతిపత్రం**

డిసెంబర్ 1 లి ప్రజా జ్యోతి చెన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఇసుకపల్లె మజార గ్రామమును ప్రత్యేక పంచాయతీగా ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శిరివెళ్ళ మండల కేంద్రంలో ని మండల ప్రజా పరిష్యత్తు కార్యాలయం లో ఎంపీడీవో శివ మల్లేశ్వరప్పను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి మధు ఆధ్వర్యం వహించారు. ఇసుకపల్లె గ్రామం స్వాతంత్రం వచ్చిన 80 ఏళ్లైనా అభివృద్ధి చేరని గ్రామంగా ఉండటం విచారకరమని సిపిఐ తాలూకా కార్యదర్శి భాస్కర్ , రుద్రవరం మండల కార్యదర్శి బాలనరసింహుడు , రైతు సంఘం మండల కన్వీనర్ పెద్దిరెడ్డి పేర్కొన్నారు. చెన్నూరు పంచాయతీకి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో 500 గడపలు , దాదాపు 2,000 జనాభా , 800 మంది ఓటర్లు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ప్రత్యేక పంచాయతీ హోదా ఇవ్వలేదని తెలిపారు. చెన్నూరు పంచాయతీకి వచ్చే నిధులన్నీ ప్రధాన గ్రామానికే పరిమితమైపోతున్నాయి గాని మజార గ్రామంగా ఉన్న ఇసుకపల్లెను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధి లైట్లు , రోడ్లు



, తాగునీటి సౌకర్యం వంటి కనీస మౌలిక వసతులు కూడా అందడం లేదని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ - రూరల్ డెవలప్మెంట్ శాఖ తాజాగా జీ.ఓ నెంబర్ 61 బ్యాన్ పునరుద్ధరించిన నేపధ్యంలో , జీ.ఓ నెంబర్ 97 ప్రకారం ఇసుకపల్లెను రాబోయే పంచాయతీ ఎన్నికల ముందు ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామలింగం , చిన్న గంగన్న , పాములేటి , మౌలాలి , పెద్ద మధు , దాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై జల్లెడ పడుతున్న మైదుకూరు పోలీసులు

**డిసెంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు పట్టణం లో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై పోలీసులతో కొనసాగుతున్న దాడుల స్పెషల్ డ్రైవ్, అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా. మైదుకూరు పోలీసుల ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక. గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ సి.ఐ కె .రమణా రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ



మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.



సోమవారం ప్రొద్దుటూరు రోడ్డు, జగనన్న కాలనీ, కొత్త బైపాస్, నంద్యాల రోడ్డు తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో పట్టణంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ గారు తెలిపారు.

# పాలకొల్లులో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అవగాహన ర్యాలీ.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 1.** ప్రతీ ఏటా డిసెంబర్ ఒకటిన జరిగే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పాలకొల్లు లోని ఏ.ఎస్.ఎన్.ఎం. కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -1, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఎయిడ్స్ అవగాహన ర్యాలీ జరిపారు. ర్యాలీ ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి మాట్లాడుతూ, యువతలో ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమన్నారు. దానికి సంబంధించిన అపోహలను తొలగిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించవలసిందిగా ఆమె పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ, ఎయిడ్స్ నివారణకు సంబంధించి జాగ్రత్తలు, సురక్షిత జీవన శైలులు, పరీక్షల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎన్ఎస్ఎస్ బాధ్యతల్లో ఒకటని తెలిపారు. ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై ప్రధాన రహదారుల గుండా సాగి, ప్రజలకు “ఎయిడ్స్ అవగాహనే రక్షణ”, “జ్ఞానం రక్షణకు ఆయుధం”, “ఓపిక, అవగాహన, సహకారం” వంటి నినాదాలతో చైతన్యం కల్పించింది. విద్యార్థులు ప్లకార్డులు, పోస్టర్ల ద్వారా సామాజిక బాధ్యతను చాటారు.రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ పి జోష్నా మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష లేకుండా సమాన హక్కులు, గౌరవం ఇవ్వాలనీ, సమాజం వారి పట్ల మానవతా దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్




ప్రిన్సిపల్ టి కృష్ణ, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ కె భద్రాచలం, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యామిని,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, ఇతర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నింటిని ప్రజల ప్రయోజనార్థం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిజాంపట్నం మేకల శోభారాణి ఇంటికి వెళ్లి కలెక్టర్ స్వయంగా పింఛన్ అందజేశారు. శోభారాణి ప్రస్తావించిన తాగునీటి సమస్యపై స్పందించిన కలెక్టర్, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా త్వరితగతిన సురక్షిత తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అరటి బోదెలతో గృహోపకరణాలు, సుగంధ కొవ్వొత్తులు తయారుచేస్తున్న మహిళలను సందర్శించి వాటిని పరిశీలించారు. మహిళల ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ రూ.500లకు కొనుగోలు చేశారు. రైతుల వరి పంట కొనుగోలుపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని కలెక్టర్ వివరించారు. నిజాంపట్నం రైతు సేవా కేంద్రంలో గోనె సంచులు, టార్పాలిన్ పట్టాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేసి, వర్షాల సమయంలో ధాన్యం సురక్షితంగా భద్రపరచుకోవాలని సూచించారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అత్యవసర గోదాములు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. రైతులు కోత అనంతరం పంట తేమ 17 శాతం చేరుకున్న తర్వాత రైతు సేవా కేంద్రాలలో విక్రయించవచ్చని వివరించారు. రైస్ మిల్లులకు అనుసంధానంగా 30 ట్రాక్టర్లను ఏర్పాటు చేశామని, అవసరమైతే రైతులు వాటిని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామలక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సకల శాస్త్రములు వేదములు సారాంశమే భగవద్గీత

**- ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ**



**లావేరు , ప్రజా జ్యోతి న్యూస్:** సకల శాస్త్రములు వేదములు సారాంశమే భగవద్గీత అని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ అన్నారు. లావేరు మండలం అదపాక గ్రామంలో భగవద్గీత ప్రవచనములు , 18 అధ్యాయాలు భగవద్గీత పారాయణం చేసిన భక్తులకు భగవద్గీత గొప్పతనాన్ని శ్రీనివాసా నంద వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీతను నేర్చుకుంటే మన తలరాతలు మార్చుకోవచ్చునన్నారు. మానవ జీవితాలలో జ్ఞాన దీపాన్ని వెలిగించేదే భగవద్గీత మనిషి తన కర్తవ్యాన్ని పాలించమని బోధించేదే భగవద్గీత అని పేర్కొన్నారు. నాకు విజయము ఐశ్వర్యము రాజ్యము వద్దని కన్నీటితో కుప్పకూలిన అర్జునుడికి జ్ఞాన దీపాన్ని వెలిగించి కర్తవ్యాన్ని నిర్దేశించి ధర్మ మార్గంలో నడిపించి యావత్ ప్రపంచానికి అర్జునుని నిమిత్తంగా చేసుకొని శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతను లోకానికి అందించారన్నారు. ఎందరో మహానుభావులు భగవద్గీతను ఆశ్రయించి ముక్తిని మోక్షాన్ని పొందారన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవో గా తారకేశ్వరి.. సన్మానిస్తున్న మండల అధికారులు




**చాగలమర్రి , డిసెంబర్ 1( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రమైన చాగలమర్రిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో గా విధులు నిర్వహిస్తున్న తారకేశ్వరి సోమవారం డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు,వార్డు సచివాలయాలలో నిధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై పర్యవేక్షణ అధికారిగా, డిప్యూటీ ఎంపీడీవో గా తన వంతు బాధ్యతగా సేవలు అందిస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, హౌసింగ్ ఏఈ నవీన్, సిబ్బంది శాలువాతో సత్కరించారు.

## సీనియర్ జర్నలిస్ట్ కాలువ రమణ మృతి,నివాళులు అర్పించిన మాజీ ఎంపి రంగయ్య.

**కళ్యాణదుర్గం ఇంఛార్జి మంజునాథ్.బీ డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి).** అనంతపురం సీనియర్ జర్నలిస్ట్ కాలువ వెంకట రమణ సోమవారం హఠాత్మరణం.దశాబ్ద కాలంగా పాత్రికేయ వృత్తిలో సేవలందించిన రమణ నేడు అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో జర్నలిజం వర్గాలలో తీవ్ర విషాదం నెలకొంది.రమణ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మాజీ ఎంపి కళ్యాణదుర్గం సమన్వయ కర్త తలారి రంగయ్య హిందూపురం లోని



ఆయన నివాసం వద్ద భౌతికాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రమణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.జర్నలిజం రంగంలో కాలువ రమణ సేవలు మరువలేనివి.ఆయన మరణం తీరని లోటు అని తలారి రంగయ్య పేర్కొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం





**ఎమ్మెల్యే ముప్పిడి**


**డ్రెయిన్ల విషయంలో ప్రభుత్వంపై వైసిపి దుష్ప్రచారం చేస్తుంది**

**తాళ్లపూడి ,డిసెంబర్ 1, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలోని మలకపల్లి ,పెద్దేవం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముందుగా మలకపల్లి గ్రామంలో నూతనం గా మంజూరైన పెన్షన్లను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. అనంతరం గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ నుండి పిఎంఏజీవై నిధుల ద్వారా మంజూరుఅయిన 20 లక్షల రూపాయల విలువచేసే సీసీ డ్రైన్లకు శంకుస్థాపన చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు కాబడిన 2,43,300 రూపాయలు విలువ చేసే చెక్కులను ముగ్గురి బాధితులకు అందించారు. అనంతరం పెద్దేవం గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ నుండి పిఎంఏజీవై నిధులు ద్వారా 20 లక్షల రూపాయలు మరియు మండల పరిషత్ నిధులు ద్వారా 16.25 లక్షల రూపాయలు మొత్తం 36.25 లక్షలు రూపాయల విలువచేసే సిసి డ్రైన్లకు శంకుస్థాపన చేశారు అనంతరం గ్రామంలో నూతనంగా మంజూరు కాబడిన పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించి ముఖ్యమంత్రి సహాయం నిధి నుండి మంజూరు కాబడిన 23,400 రూపాయల చెక్కును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి ప్రతి నెల ఒకటవ తారీఖున లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఎస్సీ ఏరియాలలో అభివృద్ధి కోసం డ్రైన్లు మరియు రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గం మొత్తం రాబోయే రోజుల్లో మిగిలి ఉన్న బీటీ రోడ్లు, సిసి రోడ్లు డ్రైన్లు, మెయిన్ రోడ్లు, అంచెలంచలుగా నిర్మాణాలు చేపడతామన్నారు. అదేవిధంగా పెద్దేవం గ్రామంలో ఎటువంటి తీర్మానం మరియు ప్రభుత్వం అనుమతి లేకపోవడంతో కొన్ని డ్రైన్లు మంజూరు కాకుండానే స్థానిక వైకాపా నాయకులు డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేసి కావాలనే దురుద్దేశంతో కూటమి ప్రభుత్వంపై వైకాపా దుష్ప్రచారం చేసి అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అడ్డుకుంటుందని మాపై బురద చల్లాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమని రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రేకపల్లి మంగామని, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు,ఆర్డబ్ల్యూఎస్ జేఈ సూర్జహన్,మండల టిడిపి అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, మద్దిపాటి ప్రకాశరావు, మద్దిపాటి రామారావు, మద్దుకూరి ఎర్రబ్బులు, ఎంపీటీసీ హరిబాబు, రేకపల్లి ముత్యాలరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిగరిపల్లి గోపి, కొప్పాక జవహర్, కల్లూరు సుబ్రహ్మణ్యం, నామన బూరయ్య, కూచిపూడి గణపతి, అన్నమరెడ్డి సత్తిబాబు,కోడి శంకరం, బోడపాటి గంగరాజు, మరియు కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# జిల్లా డెమోక్రట్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ఆరోపణలు తగదు

- ఫెడరేషన్ నాయకుల ఖండన పూర్తి హాస్యాస్పదం,అర్థరహితం
- సర్పంచ్ ప్రతినిధి , ఎంపీటీసీ అనుచరుల ఆదేశాలతో పాఠశాలలో విలువైన వస్తువులు అమ్మేశారని విమర్శించడం సమంజసం కాదు
- పాఠశాలకు సంబంధించిన వాటిపై పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించించాలని ప్రధాన ఉపాధ్యాయులకు తెలియదా ?
- అసత్యాలను నమ్మి జిల్లా డెమోక్రట్ టీచర్స్ ఫెడరేషన్ తప్పుడు ఖండనలు చేయడం మానుకోవాలి
- సర్పంచ్ తమ్మినైన మణెమ్మ ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ తమ్మినైన ఆమ్మాజీ

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం, తాడివలస గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆర్థిక వ్యవహారాలపై స్థానిక పిర్యాదు దారుని పిర్యాదు మేరకు తేదీ 29/11/25 న,జిల్లా సహాయ విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారుల విచారణ అనంతరం ప్రధానోపాధ్యాయులు పై వచ్చిన పత్రికా కథనాల పై డెమోక్రట్ టీచర్స్ ఫెడరేషన్ - శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి , గౌరవ అధ్యక్షులు కోత ధర్మారావు పత్రికా ముఖంగా ఇచ్చిన ఖండన పూర్తిగా అవాస్తవం,అర్థరహితం అని స్థానిక సర్పంచ్ తమ్మినైన మణెమ్మ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ తమ్మినైన అమ్మాజి, మండిపడ్డారు .గౌరవ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వ్యక్తులు స్థానిక సర్పంచ్ భర్త, యం.పి.టి.సి అనుచరులు చెపితేనే ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో ఉన్న విలువైన చెట్లు,ఫర్నిచర్,ఇనుపగేటు అమ్మేశారు అని చెప్పటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పాఠశాలకు సంబంధించిన వస్తువులు అమ్మినపుడు పాఠశాల పేరెంట్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి , చర్చించి,సభ్యులు తీర్మానం అనంతరం ఆ విషయాన్ని అధికారులకు తెలియచేసి వారి అనుమతులు పొందాలనే విషయం ప్రధానోపాధ్యాయులు కు తెలియదా అని మండిపడ్డారు. సర్పంచ్ భర్త, యం.పి.టి.సి అనుచరులు చెపితే అమ్మేస్తారా,దీనిని జిల్లా నాయకులుగా మీరు సమర్థిస్తారా అని ఎద్దేవా చేశారు.ఈ పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేసిన వ్యక్తి పదానోపాధ్యాయుడుని ప్రసన్నం చేసుకుని ఆడిన వింత నాటకాలు టీచర్స్ ఫెడరేషన్ నాయకులకు కనిపించలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యూనియన్ నాయకులు తన వెంట ఉన్నారని,జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నాకు అందరూ తెలుసు అని ,పూర్తి స్థాయి రాజకీయ పలుకుబడి ఉందని గొప్పలు చెప్పుకుంటూ గణిత ఉపాధ్యాయుడు చేసిన వ్యవహారం నాయకుల దృష్టికి చేరలేదా అన్నారు. .మీ లాంటి పెద్దల అందరి ఆశీస్సులుతో ఫస్టు అసిస్టెంట్ ఉండగా తరువాత ఉపాధ్యాయుని పేరుతో పాఠశాల సంభదించిన బ్యాంక్ ఖాతాలు ఎందుకు ఉన్నాయో,ఫస్టు అసిస్టెంట్ గుమాస్తా ఉండగా ఖాళీ టి.సి , స్టడి సర్టిఫికెట్లు పై ప్రధానోపాధ్యాయులు సంతకాలు చేయించి, పాఠశాల పనివేళలలోనూ ,వేసవి సెలవులలోనైతే తనను పాఠశాలకు రానివ్వకుండా తమ గ్రామానికి పిల్లలను రప్పించుకుని ఈయనే సర్టిఫికెట్లు జారిచేయటకు సంఘం నాయకులు తమ వెనుక ఉన్నారనే ధైర్యమే కారణమా అని ప్రశ్నించారు. పాఠశాలలో 2025 మార్చి నెలలో ఫేరివల్ ఫంక్షన్ అని పేరుచెప్పి పిల్లదగ్గర రూ. 500/ వసూలు చేసిన ఘనత మీ సంఘ అధ్యక్షునిదే అని ఆరోపించారు. పాఠశాలలో ఉన్న విలువైన సామాగ్రిని పేరెంట్స్ కమిటీ,పై అధికారుల అనుమతి అక్కర లేదు ఇక్కడ మేమే సుప్రీం అని తక్కువ ధరకు అమ్మేసిన వ్యక్తులు సర్పంచ్ భర్తకి డబ్బులు ఇచ్చారంటే సంఘ నాయకులు ఎలా నమ్మారన్నారు. సంఘ అధ్యక్షుడు హోదాలో ఉన్న ప్రధాన ఉపాధ్యాయుడు తను పనిచేసిన కాలంలో పాఠశాలకు ఎప్పుడైనా లంచ్ బాక్స్ తీసుకు వచ్చిన సందర్భాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. అధ్యక్ష హోదాలో మధ్యాహ్న భోజన పథకం వాళ్లకు ప్రలోభ పెట్టి వారు వండిన భోజనమే కదా పాఠశాలలో చేసేవాళ్ళు ఈ విషయం తప్పు అని ప్రధానోపాధ్యాయులు కు తెలియదా అని గుర్తుచేశారు., మిగిలిన ఉపాధ్యాయులకు లేని ప్రత్యేకత గణిత ఉపాధ్యాయు డికి ఎందుకన్నారు. గణిత ఉపాధ్యాయుడు , ప్రధానోపాధ్యాయులు కలిపి 2024-25 విద్యా సంవత్సరం అక్టోబర్ నెలలో ఇద్దరు విద్యార్థులను పాఠశాలలో చేర్పించి ,వారు ఈ పాఠశాలలోనే 8,9 తరగతులు చదివినట్టుగా వారికి బోనిఫైడ్ సర్టిఫికెట్లు జారీ చేసిన మాట వాస్తవం కాదా అని ఆరోపించారు.ఆ సంవత్సరం వారి ఇద్దరికీ ఆన్లైన్ లో కొంత కాలం హాజరు చూపించారని , అక్కడితో ఆగకుండా వారికి పబ్లిక్ పరీక్షలు వ్రాయటానికి హాజరు సరిపోకపోయినా వారిని పబ్లిక్ పరీక్షలు వ్రాయటానికి ఎలా అనుమతించారన్నారు.




.వారి నుంచి ఏమి ఆశించారని ఈ విషయం తప్పు అని ప్రధానోపాధ్యాయులు వారికి అనిపించలేదా అన్నారు., సంవత్సరం అంతా చదువుతున్న విద్యార్థులు కు ఒకరూల్ వీరికి ఒకరూలా,వారు ఇద్దరు పరీక్షలు వ్రాయలేరు వారిని పాస్ చేయాలి అనే ఉద్దేశ్యం తో మాస్ కాపీయింగ్ కు సహకరించిన మాట వాస్తవం కాదా అన్నారు. గుమికూడి పాఠశాలలో చేస్తున్న మోసాల పై ,పనులుపై వీరిని ప్రశ్నిస్తే గ్రామ పెద్దలపై లేని పోని అబండాలు వేసి వ్యక్తిగతంగా , కులం పరాంగా విమర్శలను చేస్తూ,సోషల్ మీడియా గ్రూప్ లలో వాయిస్ రికార్డ్స్ పెడుతూ విషయాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. వీరు చెప్పున్న అసత్యాలను నమ్మి జిల్లా డెమోక్రట్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు పూర్తి విషయాలు తెలుసుకోకుండా ఇటువంటి తప్పుడు ఖండనలు ఇవ్వడం మానుకోవాలని చైర్మన్, సర్పంచ్ లు హితవు పలికారు.తప్పుడు వ్యక్తులను నమ్మి తప్పుడు ఖండనలు ఇవ్వడం మీ వ్యక్తిత్వానికి హానికరమని,మీకు ఉన్న నైతిక విలువలను దిగజార్చుకోవటమే అవుతుందన్నారు. భవిష్యత్ లో ఇటువంటి ఖండనలు ఇచ్చేముందు విషయం పై పూర్తి సమాచారం తో పాటు వాస్తవాలను గ్రహించాలని కోరారు.

# స్మారక చిహ్నాల సంరక్షణకు ఖర్చు చేస్తున్న నిధులెన్ని

**- లోకసభ లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్న**

**నెల్లూరు బ్యూరో డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** దేశవ్యాప్తంగా ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుండి రాష్ట్రాల వారీగా జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్మారక చిహ్నాలుగా గుర్తించబడిన స్మారక చిహ్నాలు ఎన్ని అని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు అన్నారు. ఈ మేరకు సోమవారం నుంచి ప్రారంభమైన పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో స్మారక చిహ్నాల అంశంపై ఆయన లోక్ సభలో పలు ప్రశ్నలు వేశారు. ప్రభుత్వం ప్రస్తుత జాబితాను హేతుబద్ధీకరించాలని భావిస్తోందా అని ఆరా తీశారు. గత ఐదు సంవత్సరాలలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్మారక చిహ్నాల నిర్వహణ మరియు పునరుద్ధరణ కోసం వినియోగించిన నిధుల వివరాలు కోరారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్మారక చిహ్నాల నిర్వహణ/పునరుద్ధరణకు ప్రైవేట్ సంస్థలను స్పాన్సర్ చేయడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుందా ప్రశ్నించారు. అలాగే స్మారక చిహ్నాల వద్ద సందర్శకుల రద్దీని పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలని కోరారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి ప్రశ్నలకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 3685 పురాతన స్మారక చిహ్నాలు, పురావస్తు ప్రదేశాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన అవశేషాలను భారత పురావస్తు సర్వే గుర్తించి పర్యవేక్షిస్తోందన్నారు. వాటిలో 135 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నాయని చెప్పారు. పురాతన స్మారక చిహ్నాలు లేదా పురావస్తు ప్రదేశాలు, అవశేషాలను జాతీయ ప్రాముఖ్యత కలిగినవిగా ప్రకటించడం అనేది పురాతన స్మారక చిహ్నాలు మరియు పురావస్తు ప్రదేశాలు మరియు అవశేషాల చట్టం - 1958 నిబంధనల ప్రకారం చేపట్టే ఒక సాధారణ ప్రక్రియ అని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ లో అమరావతి సర్కిల్ లో స్మారక చిహ్నం పరిరక్షణ, సంరక్షణ మరియు పర్యావరణ అభివృద్ధి కోసం కేంద్రం నిధులు విడుదల చేసిందని చెప్పారు. 2020- 21లో 4.57 కోట్లు, 2021- 22లో 5.75 కోట్లు, 2022- 23లో 11.60 కోట్లు, 2023- 24లో 14.70 కోట్లు, 2024- 25లో 6.50 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రక్షిత స్మారక చిహ్నాల కోసం ప్రత్యేకంగా అడాప్ట్-ఎ-హెరిటేజ్ 2.0 కార్యక్రమం సెప్టెంబర్ 2023లో ప్రారంభించబడిందని, , ఇది ప్రైవేట్/ప్రభుత్వ రంగ కంపెనీలు మరియు లు/ట్రస్టులు/సంఘాలు మొదలైన వాటితో పరస్పర చర్చ కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి, సందర్శకుల అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు వాటిని సందర్శకులకు అనుకూలంగా మార్చడానికి స్మారక చిహ్నాల వద్ద సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి/ అందించడా నికి ఉద్దేశించబడిందన్నారు.ప్రపంచ వారసత్వ దినోత్సవం, ప్రపంచ వారసత్వ వారం, అంతర్జాతీయ మ్యూజియంల దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి వంటి వివిధ సందర్భాలలో పురావస్తు శాఖ ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు, ఇతర కార్యక్రమాల ద్వారా సాంస్కృతిక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుం దని తెలిపారు.దేశంలోని వివిధ రక్షిత స్మారక చిహ్నాలు,



ప్రదేశాలలో పర్యాటకుల అవసరాలకు అనుగుణంగా వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. అంతేకాకుండా, తాగునీరు, మరుగుదొడ్లు మరియు బెంచీలు, మార్గాలు, వీల్ చైర్లు, ర్యాంప్‌లు, సైనేజ్‌లు, బ్రెయిలీ సైనేజ్‌లు వంటి సౌకర్యాలు సందర్శకులకు మెరుగైన అనుభవాన్ని అందించడానికి, వాటిని సందర్శకులకు అనుకూలంగా మార్చడానికి వీలవుతుందని, వసతుల మెరుగుదల నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు.

## జియో ట్యాగింగ్ గడువు పొడిగింపు పిఎం ఏవై 2.0 లబ్ధిదారులకు మరో అవకాశం



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబరు 1:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎం ఏవై 2.0) పథకం కింద గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసినవారు, ఇంకా దరఖాస్తు చేయని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. గృహ నిర్మాణానికి సంబంధించి జియో ట్యాగింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు గడువును డిసెంబరు 14, 2025 వరకు పొడిగించినట్లు గృహ నిర్మాణ శాఖ మండల అధికారి ఏఈ త్రిశూల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “గుడిబండ మరియు అమరాపురం మండలాల్లో పిఎం ఏవై 2.0 పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పంచాయతీ సచివాలయాల్లో గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలి. అలాగే, హౌసింగ్ ఇంజినీరింగ్ సిబ్బంది ద్వారా తమ స్థలాల్లో జియో ట్యాగింగ్ చేయించుకోవాలి. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్లకు కూడా జియో ట్యాగింగ్ తప్పనిసరి” అని పేర్కొన్నారు. అలాగే, లబ్ధిదారులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, స్థలాధికార ధ్రువీకరణ పత్రం, జాబ్ కార్డు వంటి అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, తద్వారా తమ స్వంత గృహ కలను సాకారం చేసుకోవాలని మండల అధికారులు సూచిస్తున్నారు

## పొందూరు నూతన డిప్యూటీ ఎంపిడిఓ గా దుంపల అప్పన్న

**- పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల నూతన డిప్యూటీ ఎంపిడిఓ గా దుంపల అప్పన్న సోమవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో టెక్కలి లో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ గా 8 సంవత్సరాలు , పొందూరు మండల పరిషత్ లో జూనియర్ అసిస్టెంట్ గా 5 సంవత్సరాలు ,పొందూరు పి. ఐ.యు సబ్ డివిజన్ పొందూరు ఒక సంవత్సరం ,పి. ఐ.యు సబ్ డివిజన్ ఎచ్చెర్ల లో సీనియర్ అసిస్టెంట్ గా ఒక సంవత్సరం ,శ్రీకాకుళం పి. ఐ.యు డివిజన్ సీనియర్ అసిస్టెంట్ గా పది సంవత్సరాలు ,జిల్లా పరిషత్ లో సీనియర్ అసిస్టెంట్ గా ఐదు సంవత్సరాలు , సీసీ గా రెండు సంవత్సరాలు పనిచేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పదోన్నతిపై పొందూరు మండల డిప్యూటీ ఎంపిడిఓ గా , గ్రామ వార్డు సచివాలయాల అధికారిగా దుంపల అప్పన్న బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈయనకు ఎంపీడీఓ ఎస్ వాసుదేవ రావు , డిప్యూటీ ఎంపీడీఓ పొందూరు సింహాచలం , సీనియర్ సహాయకులు కె ఆంజనేయులు , జూనియర్ సహాయకులు సునీల్ రాజ్ కుమార్ పండా , టైపిస్టు వై రాజేష్, బండారి ఆఫీస్ సబార్డినేట్లు సాయి చైతన్య, రాజశేఖర్, చందన ,భారతి అందరూ కలిసి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తామన్నారు.

## అర్హులైన లబ్దిదారులు నూతన ఇళ్ళు నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకోండి....

**పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయి....**

**మండల కన్వీనర్ చంద్ర..**



**వరికుంటపాడు డిసెంబర్ 1(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పిలుపు మేరకు ఉదయగిరి శాసనసభ్యులు గౌరవనీయులు కాకర్ల సురేష్ గారు నాయకత్వంలో పేదలకు గూడు కల్పించడమే లక్ష్యం గృహ నిర్మాణాల కొరకు గ్రామంలో కూటమి నాయకులు భాగ్యస్వాములై ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు లబ్ధిదారులను గుర్తించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారిని సంప్రదించి ప్రతి లబ్ధిదారునికి ఇళ్లు మంజూరు కు కృషి చేయ వలసిందిగా కోరుకుంటు అదేవిధంగా మనకు 5 రోజులు మాత్రమే సమయం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు మన మండలంలో ఉండే నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి లబ్ధిదారునికి ఇల్లు నిర్మించుకునేందుకు తమ వంతు కృషి చేయవలసిందిగా కోరుకుంటున్నాను.

## ప్రజాజ్యోతి వార్త కు స్పందించిన అధికారులు



**ప్రజా జ్యోతి న్యూస్ డోన్** ఈ నెల 30 న ప్రజా జ్యోతి న్యూస్ పేపర్ లో ప్రచురించిన తంసప్ బాటిల్లో బొద్దింక కలకలం వార్త కు స్పందించిన అధికారులు. నంద్యాల జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ షేక్ ఖాసిం వలి తమ్ సాప్ బాటిల్ లో కీటకం ఆ విషయంపై సోమవారం పట్టణంలోని ఆ తంసప్ కు సంబంధించిన దుకాణాన్ని ఏజెన్సీని సందర్శించి వివరాలను సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డోన్ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీలోని మహేశ్వరి కిరాణ షాప్ నందు ఈనెల 25వ తేదీన 250 మిల్లీలీటర్ల థమ్సప్ను 22 రూపాయలకు కొనుగోలు చేశాడు. ఆ తంసప్ లో కీటకం ఉడ్డం తో ఆ విషయాన్ని మీడియాకు తెలియజేయగా ఆ విషయం గురించి. ఈరోజు వివరాలను సేకరించామని ఆ థంసప్ బాటిల్ను నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారి ఆదేశాల ప్రకారం ఆ కంపెనీపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కలిగిరి శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి బాలాలయ ప్రవేశం






కళాపకర్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్.

**కలిగిరి డిసెంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** కలిగిరి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో బాలాలయ ప్రవేశం (కళాపకర్షణ) కార్యక్రమం భక్తి భరిత వాతావరణంలో ఎంతో వైభవంగా నిర్వహించబడింది. దేవాలయం ప్రాంగణమంతా వేదమం త్రోచ్ఛారణలు, నాదస్వర ధ్వనులు, మంగళభేరి నినాదాలతో కళకళలాడింది. స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రజలకు అండగా నిలుస్తూ సేవాభావంతో ముందుకు సాగే మన ప్రియతమ నాయకులు గౌరవనీయులు కాకర్ల సురేష్ గారు కలిగిరి గ్రామానికి విచ్చేసి స్వామివారి బాలాలయ ప్రవేశాన్ని ప్రత్యక్షంగా దర్శించి, ప్రత్యేక పూజలకు హాజరై, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే గారి రాకతో కార్యక్రమానికి మరింత శోభ పెరిగింది. స్థానిక ప్రజలు ప్రేమాభిమానాలతో స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధి, దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమాలపై ఆయన అభిప్రాయాలు తెలియజేసి, భక్తుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళామండలి, యువసేవా సంఘాలు మరియు ప్రాంతీయ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందే భాగ్యాన్ని సొంతం చేసుకున్నారు.

# నెల్లూరు జిల్లా లో మరో లేడీ డాన్ అరవ కామాక్షి

**డిసెంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** పెంచలయ్య హత్య కేసు తో పాటు భారీగా గంజాయి వ్యాపారం,రౌడీ ముఠాలు నిర్వహణ తో నేర సామ్రాజ్యం ఏదైనా ఘటన జరిగినప్పుడు అది కూడా రాజకీయంగా ముడి పడినప్పుడు, మీడియా లో ఎక్కువగా ఫోకస్ అయినప్పుడు మాత్రమే డాన్ ల వ్యవహారం పై పోలీసులు సీరియస్ అవుతున్నారు తప్ప ప్రివెన్షన్ ఎక్కడ జిల్లా లో శాంతి భద్రత అనేది ఇంకా పూర్తిగా లేదా?పోలీసుల మీద కి కత్తితో దాడి చేయబోయిన క్రిమినల్స్..తుపాకి వుంది కాబట్టి సరిపోయింది లేకపోతే.. సామాన్యులు పరిస్తితి ఏంటి పెంచలయ్య హత్య కేసును, పోలీసుల పై దాడిని సీరియస్ గా తీసుకున్న పోలీసులు గంజాయి ముఠా లు లో అరవ కామాక్షి తో పాటు నెల్లూరు నగరం లో ఇంకా ఎంత మంది ఉన్నా ఉక్కు పాదం మోపాల్సిందే అంటున్న ప్రజలు గంజాయి పూర్తిగా అరికట్టక పోవడానికి వచ్చే ఆర్థిక రాబడి ప్రధాన కారణం అని ఆరోపణలు నెల్లూరు జిల్లాలో 'లేడీ' డాన్ ల వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది..ఇప్పటికే లేడీ డాన్ గా మొదట నిడిగుంట అరుణ వ్యవహారం ఇటీవలే వెలుగులోకి ఇప్పుడు మరో మహిళా డాన్ అరవ కామాక్షమ్మ నేర సామ్రాజ్యం వెలుగులోకి వచ్చింది.. పదుల సంఖ్యలో ప్రత్యేక ముఠాలు ఏర్పాటు చేసుకుని గంజాయి విక్రయాలు సాగిస ప్రశ్నించిన వారిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతోంది. నగర శివారులో శుక్రవారం సీపీఎం నాయకుడు పెంచలయ్య హత్యకు కామాక్షమ్మ ముఠాయే కారణమని ఇప్పటికే పోలీసులు గుర్తించారు. ఆమెతో పాటు, ఆమె ముఠాపై ఇప్పటికే హత్యాయత్నం, గంజాయి విక్రయాలు, రైల్వే ఆస్తుల చోరీ కేసులు, సస్పెక్ట్ షీట్లు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నెల్లూరులోని బోడిగాడితోటలో కామాక్షమ్మ (35) నివాసం. భర్త డ్రైవరుగా పనిచేస్తున్నాడు.. ఆమె గంజాయి క్రయవిక్రయాలతో డాన్ గా ఎదిగింది. యువతకు " విద్యార్థులకు గంజాయి విక్రయించడాన్ని వృత్తిగా మార్చుకుంది. నవాబుపేట పోలీసు స్టేషన్లో ఆమెపై సస్పెక్ట్ షీట్, ఇతర కేసులు ఉన్నాయి. కామాక్షమ్మ సోదరుడు జేమ్స్ పై నవాబుపేట తదితర పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. వారికి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆర్డీటీ కాలనీలో ఇల్లు ఇవ్వడంతో అక్కడకు మకాం మార్చారు. పాత ఇనుము, చిత్తు కాగితాలను సేకరించే దుకాణం నిర్వహిస్తున్న ఆమె చిత్తు కాగితాలు ఏరుకునే యువకులు, వారితో గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం. సీపీఎం నాయకుడు పెంచలయ్య గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తుంటారు. ఈ విషయంలో కామాక్షమ్మ ముఠాను వారించడంతో పాటు స్థానిక దేవాలయంలో



పెంచలయ్య పెత్తనం పెరగడాన్ని ఆమె తట్టుకోలేకపోయింది. అందుకే హత్య చేయించిందని పోలీసులు గుర్తించారు. కామాక్షమ్మ, ఆమె భర్త జోసెఫ్ పాటు సోదరులు జేమ్స్, కార్తిక్, చెల్లెలు భర్త ఈ హత్య కేసులో ఉన్నట్లు సమాచారం. కామాక్షమ్మపై పోలీసులకు ఫిర్యాదు చేయడమే పెంచలయ్య హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి, పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ప్రభుత్వం తమదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.

**డిశంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని 11 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో పర్యటించిన మంత్రి నారాయణ జోరువానలో సైతం ఇంటింటిటికీ వెళ్లి పెన్షన్ ను అందజేశారు. తుఫాను ప్రభావంతో ముసురు పట్టి కుండపోత వానలు కురుస్తున్న వేళ ఉదయాన్నే పెన్షన్ల పంపిణీ కు తమ ఇంటికి వచ్చిన మంత్రి నారాయణను చూసి స్థానిక ప్రజలు ఆశ్చర్యచకితులయ్యారు. జయజయ ధ్వానాలతో తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను వందశాతం అమలు చేయడమే కాకుండా చెప్పని పనులను సైతం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించనప్పటికీ ముఖ్యమంత్రికి గల అపార అనుభవంతో కేవలం పెన్షన్స్ కోసమే ఇప్పటివరకు 50 వేల కోట్ల రూపాయల నిధులు వెచ్చించామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన ఠంచను గా రాష్ట్రవ్యాప్తంగా 68 లక్షల మందికి నిరాటంకంగా పెన్షన్ అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు తో పాటు ఉచిత బస్సు ప్రయాణం వంటి అన్ని పథకాలను అమలు చేస్తున్నామన్నారు. త్వరలో



మరో వంద అన్న క్యాంటిన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..



"ప్రతి లబ్ధిదారునికి న్యాయం చేయడమే మా లక్ష్యం"
పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్..
పింఛన్ పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల కు స్వయంగా పెన్షన్ అందించిన ఎమ్మెల్యే కాకర్ల..




**కలిగిరి డిసెంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** కలిగిరి మండలం గంగిరెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం లో గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు హాజరై, స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ లను అందజేశారు. రాజాల రత్నమ్మ భర్తకు గతంలో ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ ఆయన మరణంతో నిలిచిపోయింది. కొత్తగా ప్రవేశపెట్టిన స్పౌస్ పింఛన్ పథకం కింద ఆమెకు ఆ పింఛన్‌ను కేటాయించగా, ఆ తొలి పింఛన్‌ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారి చేతుల మీదుగా ఆమెకు అందించారు. అదే విధంగా వితంతు, వికలాంగ, వృద్ధాప్య తదితర అన్ని రకాల పెన్షన్లను ఎమ్మెల్యే గారు స్వయంగా లబ్ధిదారులకు అందించి, ప్రభుత్వం అందించే సహాయాన్ని నేరుగా ప్రజల దాకా తీసుకువెళ్లే విధానాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పింఛన్ మొత్తాన్ని పెంచి ప్రతి లబ్ధిదారుడికి అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వేలాది కుటుంబాలకు ఆర్థికంగా గట్టి తోడ్పాటును అందించడమే కాక, ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచింది. ప్రతి పేదవాడికి, అవసరమైన ప్రతి వ్యక్తికి సహాయం అందేలా చూడటం తమ ప్రభుత్వ ధ్యేయమని, సామాజిక న్యాయం సాధనలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మురికి కాలువలో మృతదేహం



**డిసెంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు పట్టణం ఈశ్వర్ రెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న పాత బట్టల వ్యాపారం చేసే నరసింహులు 40 రోజుల కిందట కనిపించకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిన వైనం. కుటుంబ సభ్యులు తప్పిపోయాడంటూ సోషల్ మీడియాలో ఫోటోతో కూడిన పోస్టులు. వివిధ ప్రాంతాల్లో గాలించిన కనిపించని నరసింహులు. ఈరోజు రామేశ్వరం రోడ్డు లోని సాయిబాబా దేవాలయం పక్కన ఉన్న కళ్యాణమండపం ముందు మురికి కాలువలో పూడికల తొలగింపు! మగ వ్యక్తి మృతదేహం మురికి కాలువలో ఉన్న విషయం వెలుగులోకి. వన్ టౌన్ పోలీసులకు సమాచారం. పోలీసులు రాక...మృతదేహాన్ని వెలికి తీసిన మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది. మృతదేహం 40 రోజుల క్రితం కనిపించకుండా వెళ్లిపోయిన నరసింహులుదే అయి ఉంటుందని అనుమానం. మృతదేహానికి ఉన్న బట్టల ఆధారంగా కుళ్ళిపోయి ఉన్న మృతదేహాన్ని గుర్తిస్తున్న కుటుంబ సభ్యులు. కాలువపై పరిచిన బండల క్రిందికి మృతదేహం ఎలా వెళ్ళిందన్న విషయంపై విచారణ. కాలువలో మృతదేహం ఉంటే దుర్వాసన రాకపోవడం పై అరా. మద్యం మత్తులో కాలువలో పడిపోయి మృతి చెందార. మరేదైనా కారణమా అన్న కోణంలో పోలీసుల విచారణ! పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం..




**ఉదయగిరి డిసెంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్ వెంకట్)** ఉదయగిరి మండలంలోని కొండాయపాలెం గ్రామపంచాయతీ మాసాయిపేట గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం.. లిఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు కాకర్ల సురేష్ గారు మరియు రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి గార్ల ఆదేశాల మేరకు, మండల యూత్ నాయకులు గానుగపెంట నారాయణ రెడ్డి ,మండల నాయకులు బొగ్గవరపు శ్రీహరి మరియు సచివాలయం సిబ్బంది, ఉదయం 6:00 గంటల నుండి పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి పేద వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రతి నెల ఒకటవ తేదీన ఉద్యోగస్తుల జీతాల కంటె ముందుగా అందించటం చాలా మంచి కార్యక్రమగా పేర్కొనటం జరిగింది, అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా జరగటానికి ముఖ్య కారకులైన మన ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతఘ్నతలు తెలపటం జరిగినది. పై కార్యక్రమంలో టీడీపి నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యల్లో భాగంగా సోమశిల జలాశయం నీటి నిల్వను తగ్గించిన అధికారులు

**మొత్తం 78 టీఎంసీ లు నిల్వ సామర్థ్యం ఉండగా తుఫాను వరదలు దృష్ట్యా 69 టీఎంసీ లు ఉండేలా చర్యలు..**

**హఠాత్తుగా జలాశయానికి వరదలు వచ్చినా ఒక్కసారి కిందకు నీరు వదలకుండా ముందు జాగ్రత్తగా వాటర్ మేనేజ్మెంట్ చేస్తున్న అధికారులు**

**డిసెంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** దిత్వా తుపాను నేపథ్యంలో నెల్లూరు జిల్లా లోని ప్రధాన జలాశయం సోమశిల లో నీరు నిల్వ,కిందకు వదలడం పై అధికారులు దృష్టి సారించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు ఇప్పటికే నీటి నిల్వను తగ్గించారు. ఈ సీజన్లో జలాశయం నిర్వహణపై ప్రత్యేక దృష్టి నిలిపారు.సోమశిల జలాశయం సామర్థ్యం 78 టీఎంసీలు కాగా- 75 టీఎంసీల వరకు నీటిని నిల్వ చేసే అవకాశం ఉంది. ఈ ఏడాది సెప్టెంబరు రెండో వారంలోనే ఆ మార్కును తాకగా-వరదల కాలం ముందుండటంతో 73 టీఎంసీల స్థాయిలో నిల్వను మొదట నియంత్రించారు. తుపాను హెచ్చరికల సమయంలో దాన్ని మరింత తగ్గించి.. ఒకేమారు భారీ స్థాయిలో నీటిని విడుదల చేసే పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తాజాగా దిత్వా తుపాను నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలతో 69 టీఎంసీలకు తగ్గించారు. ఆదివారం ఉదయం పైతట్టు నుంచి 14,569 క్యూసెక్కులు వస్తుండగా... జలాశయం నుంచి 32,500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. తద్వారా నిల్వ 69.36 టీఎంసీల స్థాయికి చేరింది.

## జోరు వానలో ఇంటింటికి వెళ్లి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి పింఛన్లు అందజేత**


**వర్షంలో సైతం తమ ఇంటికి వచ్చి పెన్షన్ అందచేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



**డిసెంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** నెల్లూరు రూరల్ పరిధిలోని 28వ డివిజన్ కేశవులనగర్ లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఇచ్చిన మాట ప్రకారం 4 వేలు పెన్షన్ అందిస్తున్న మంచి ప్రభుత్వం మాది. పెన్షన్ల పంపిణీ విషయంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉదారంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో ఎక్కడికక్కడ వాడవాడల ఉద్యోగులతో కలిసి నాయకులు పండగ వాతావరణం లో పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

# పేదవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పెద్దఎత్తున పింఛన్ల పంపిణీ

- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.
ప్రళయం వచ్చినా సరే 1వ తేదీనే పింఛన్లు అందించాలనేది సీఎం చంద్రబాబు సంకల్పం
ఒకటో తేదీన జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు అందరూ పేదల సేవలోనే...
ప్రతినెలా 1వ తేదీన పింఛన్ల పంపిణీతో రాష్ట్రవ్యాప్తంగా పండుగరోజు
దేశంలో ఎక్కడాలేని విధంగా పింఛన్ల పంపిణీకి వేల కోట్లు ఖర్చుచేస్తున్నాం
రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**డిసెంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** పేదల అభ్యున్నతే లక్ష్యంగా ఇచ్చిన మాటకు కట్టుబడి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తూ ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడే దనని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పునరుద్ఘాటించారు. ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం సంగం మండలం గాంధీజనసంఘం గిరిజనకాలనీలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పంపిణీ చేశారు. జోరువానలోనూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేదల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు అందించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల పింఛన్ల పంపిణీకి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్న ఏకైక ప్రభుత్వం సీఎం చంద్రబాబా నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వమని చెప్పారు. ఇది మంచి ప్రభుత్వం..మీకోసం పనిచేసే ప్రభుత్వమని, ఎంత పెద్ద తుఫాను వచ్చినా, ప్రళయం వచ్చినా సరే 1వ తేదీన పింఛన్లు ప్రతి ఇంట్లో ఇచ్చి తీరాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ప్రజలకు వివరించారు. ప్రతినెలా 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అధికారయంత్రాంగం, ప్రజాప్రతినిధులు అందరూ పేదల సేవలో ఉండేలా ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారని, ఆ మేరకు పేదలకు పండుగవాతావరణంలో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఒక్క నెల్లూరుజిల్లాలో 3,06, 299 మందికి రూ.133.32 కోట్లు, ఆత్మకూరు నియోజకవర్గం లో 36,937మందికి రూ.16.18కోట్లు ఖర్చుచేస్తున్నట్లు చెప్పారు. రూ.4వేలు నుంచి రూ.15వేల వరకు లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు.

**ఆత్మకూరు నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు**

ఆత్మకూరు నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు మంజూరైనట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. సంగం మండలంలోని గాంధీజనసంఘం గ్రామంలో రాష్ట్రీయ గ్రామస్వరాజ్ పథకం ద్వారా పంచాయతీ భవన నిర్మాణాలకు రూ.32లక్షలను కేంద్రప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ నిర్మాణాలను స్థలాన్ని పరిశీలించినట్లు మంత్రి చెప్పారు. మరో రెండు గ్రామాలకు పంచాయతీ భవననిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు చెప్పారు. వీటిని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంత రహదారుల రూపురేఖలు పూర్తి మారుతున్నట్లు మంత్రి ఆనం చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.15కోట్లతో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు నిర్మించేలా నిధులు మంజూరు చేశామని, కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని మొదలుకానున్నట్లు చెప్పారు. గాంధీజనసంఘంలో రూ.15లక్షలు రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే మరో 7 గ్రామాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా 27కోట్లతో రహదారి నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంజూరు చేశారని, త్వరలోనే ఇందుకు సంబంధించి ఆదేశాలు అందనున్నట్లు ఆయన చెప్పారు. సంగం మండలంలోని వీర్లగుడిపాడు గ్రామానికి రాకపోకలు కల్పించేందుకు బీరాపేరువాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 25కోట్లు మంజూర య్యాయని, త్వరలోనే పనులు మొదలుపెట్టి సంగం జాతీయరహదారితో వీర్లగుడిపాడును అనుసంధానం చేస్తామన్నారు. రెండు సబ్ స్టేషన్లు కూడా నూతనంగా మంజూరైనట్లు మంత్రి చెప్పారు. నియోజకవర్గంలో 77 చిన్న ఆలయాలకు రూ.5లక్షలు చొప్పున ఆలయాల మరమ్మతులకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. తొలుత గాంధీజనసంఘంలో పంచాయతీ భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన, రామాలయం కాంపౌండ్‌వాల్, సిమెంటురోడ్డు నిర్మాణపనులను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి, ఆర్డీవో పావని, మండలస్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబర్ 1 :** పోక్సో చట్టం,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ పోక్షో చట్టం మరియు సైబర్ నేరాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన చేశారు.పోక్సో చట్టంపై అవగాహన లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించేందుకు ఉద్దేశించిన ఈ చట్టం ప్రాముఖ్యతను ఎస్.ఐ. వివరించారు.మంచి స్పర్శ,చెడు స్పర్శ,మధ్య తేడాను గుర్తించడం ,ఎవరైనా వేధించినా లేదా బెదిరించినా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయడం ఎంత ముఖ్యమో తెలిపారు. పిల్లలు ధైర్యంగా తమ సమస్యలను తెలియజేయాలని ప్రోత్సహించారు.సైబర్ నేరాలపై హెచ్చరికలు తెలిపారు.స్మార్ట్‌ఫోన్ల వినియోగం,సోషల్ మీడియా వాడకం పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాల గురించి విద్యార్థులను ఎస్.ఐ.అప్రమత్తం చేశారు.ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని (ఫోన్ నంబర్లు,బ్యాంకు అకౌంట్ నెంబర్లు, ఆధార్ వివరాలు,పాస్వర్డ్, చిరునామాలు,ఫోటోలు) అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.ఫిషింగ్,నకిలీ లింకులు, ఆన్‌లైన్ బెదిరింపులు వంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాటి బారిన పడితే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. అపరిచితుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను లేదా మెసేజ్‌లను అంగీకరించవద్దని,ఇంటర్నెట్‌ను సురక్షితంగా ఉపయోగించుకోవాలని సూచించారు.ఏదైనా సమస్య వచ్చినప్పుడు పిల్లలు సంప్రదించాల్సిన ముఖ్య నంబర్లు 112(పోలీస్) ,1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) గురించి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులలో చట్టాలపై, ఆన్‌లైన్ భద్రతపై మరింత స్పష్టతను పెంచిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.విద్యార్థులు అడిగిన సందేహాలకు ఎస్.ఐ.నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా నుండి అరిటిని ఎగుమతులు చేసి అరిటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మండి ఏజెంట్లు, ప్రైవేట్ వ్యాపారస్తులు కుమ్మక్కై అరటి ధరలను దెబ్బతీస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి:బి.సురేష్



**గుంతకల్లు (ప్రజా జ్యోతి) డిసెంబర్ 1:** మండి ఏజెంట్లు, ప్రైవేట్ వ్యాపారస్తులను కుమ్మక్కై అరటి ధరలను దెబ్బతీస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం అరిటిని కిలో 20 రూపాయ లకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకొని,జిల్లా నుండి అరిటిని ఎగుమతులు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్ ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. సోమవారం గుంతకల్లు మండ లంలోని కసాపురం గ్రామ పొలంలో చెన్నప్ప కొట్టాల ప్రాంతంలో అరిటిని సాగు చేస్తున్న రైతులను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు కలిసి భూముల ను సందర్శించి పంటను పరిశీలించి వారితో మాట్లాడ డం జరిగినది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నరేంద్ర బీటెక్, పవన్ కుమార్ ఎంబీఏ ఉన్నత చదువులు చదివిన అన్నదమ్ములు ఇద్దరు తమకు న్న ఐదున్నర ఎకరా భూమిలో రెండున్నర ఎకరాల భూమిలో అరటిని సాగు చేస్తున్నామని జి9 3500 మొక్కలను హిందూపూర్ నుండి ఒక్కొక్క మొక్క 20 రూపాయల 50 పైసలు చొప్పున కొనుగోలు చేసినామని ఎరువులు,క్రిమి సంహారక మందులు,డ్రిప్పు పరికరాలు అన్ని కలిపి ఇప్పటి వరకు దాదాపుగా నాలుగు లక్షల రూపాయలు వరకు ఖర్చు పెట్టినామని తెలుపుతు న్నారు.పంట చేతికి వచ్చే సమ యానికి మార్కెట్లో ధరలు పడి పోవడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నదని తెలుపుతు న్నారు. జిల్లాలో 15 వేల హెక్టా ర్లలో రైతులు అరటిపంటను సాగు చేసినారు. మార్కెట్లోలో మండి ఏజెంట్లు,ప్రైవేటు వ్యాపారస్తులు కుమ్మక్కై అరటికీ మార్కెట్లో ధరలను దెబ్బతీయడంతో రైతులు వందల కోట్ల రూపాయలు తీవ్రంగా నష్టపోవడం జరిగిన ది. దీనితో కొంతమంది రైతులు అరటి పంటను తొలగిస్తూ రోడ్ల మీద అరటి పండ్లను పారే వేయడం జరుగుతున్నది.దీని తో రైతులు పంటకు పెట్టిన డబ్బులు తిరిగి రాకపోవడంతో రైతులు లక్షలాది రూపాయలు అప్పులు పాలు కావడం జరుగుతున్నదని,జిల్లాలో అరటి రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతున్న ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు రైతులను ఆదుకోవడంలో,చర్యలు తీసు కోవడంలో గాని తీవ్ర నిర్లక్ష్యా న్ని చూపడం జరుగుతున్నది. ప్రభుత్వం ఇప్పటికైనా అరటి పంట టన్ను కు 20వేల రూపాయలు చొప్పున కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలి,మార్కెట్ను దెబ్బతీస్తున్న మండి ఏజెంట్లు,ప్రైవేట్ వ్యాపారస్తుల మీద చర్యలు తీసుకోవాలి, అరటిపంట పెట్టి దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరటి పంటలను పరిశీలించి రైతుల తో మాట్లాడిన వారు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి , రామాంజనేయులు, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, నారాయణ, షేక్షావలి, భాష,చంద్ర,వసికేరి తదితరులు ఉన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ అప్లికేషన్స్ అంశంపై వర్క్ షాప్

**రాయచోటి డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు "సైబర్ సెక్యూరిటీ మరియు అప్లికేషన్స్" అనే అంశంపై ఆరు రోజుల వర్క్ షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా అమిత్ కుమార్, సీఈవో, సావరి మైండ్స్, న్యూఢిల్లీ హాజరై విద్యార్థులకు విలువైన విషయాలను వివరించారు.సదస్సులో మాట్లాడిన అమిత్ కుమార్ నేటి డిజిటల్ ప్రపంచంలో బ్యాంకింగ్, ఈకామర్స్, డేటాబేస్ సంస్థలు తరచుగా హ్యాకింగ్ దాడులకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ దాడుల కారణంగా విలువైన డేటా, ఆర్థిక నష్టం చోటుచేసుకుంటుందని తెలిపారు. నెట్వర్క్ హ్యాకింగ్, అప్లికేషన్ హ్యాకింగ్, ఇంజనీరింగ్ హ్యాకింగ్ వంటి దాడులను ఎదుర్కోవడానికి సైబర్ సెక్యూరిటీ ఒక శక్తివంతమైన రక్షణ కవచమని ఆయన విశదీకరించారు.అలాగే ప్రతి డిజిటల్ సంస్థలో అడ్మినిస్ట్రేటివ్ విభాగం హ్యాకింగ్‌కు గురికాకుండా ఉండేందుకు సైబర్ సెక్యూరిటీ తప్పనిసరి అవుతుందని, ఈ రంగంలో దేశవ్యాప్తంగా 50 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను అభ్యసించాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూప్రస్తుతం యూనివర్సిటీలు అప్లికేషన్ ఆధారిత




ప్రయోగ పాఠాలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులు కళాశాలలోనే టెక్నికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయని చెప్పారు. మార్కులు మాత్రమే ప్రామాణికం కాదని, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు టెక్నికల్ స్కిల్స్‌లో దృఢత సాధించాలి అని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైబర్ సెక్యూరిటీపై వివిధ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకట రమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కోట్ల సూర్య



**డోన్ ప్రజాజ్యోతి న్యూస్** పట్టణం నందు ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి, రోగులకు అందిస్తున్న సేవలపై వివరాలు సేకరించారు. అత్యవసర చికిత్స విభాగం, ప్రసవ గది, ల్యాబ్ సేవలు, ఫార్మసీ, పేషెంట్ వార్డులు వంటి విభాగాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను ఎమ్మెల్యే సమీక్షించారు. రోగులు, వారి బంధువులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల్లో ఎక్కడైనా లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, డోన్ ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే ఆసుపత్రిలో శుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ఔషధాల అందుబాటు, పరికరాల వినియోగం వంటి అంశాలను ఉద్యోగులు నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల



**డిసెంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 39,40 వ వార్డుల యందు లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్ళి "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. 39వ వార్డు టీడీపీ నాయకులు చెంగా సిద్దయ్య,బొర్రా రామాంజనేయులు,రాము,వరుణ్,వరదరాజులు,సోమా రవి, కన్నయ్య,శివ,సంజీవ రాయుడు తదితరులు. 40వ వార్డు టీడీపీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య,అంజనమ్మ,శిలివేరు వెంకటసుబ్బయ్య,బాబు,శీను తదితరులు ఈ కార్యక్రమంలో షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు,టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి అలాగే వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రేపు గుడిబండలో మాల మహానాడు సమావేశం

ఐదు మండలాల సభ్యుల సమిష్టి చర్చకు వేదిక జిల్లా అధ్యక్షుడు హాజరు

**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 1:** మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రేపు గుడిబండ మండల పర్యటనలో భాగంగా జమ్మలబండ పంచాయతీలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని మండల ప్రధాన కార్యదర్శి గోవిందరాజు విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించారు.ఈ సమావేశం మడకశిర తాలూకా అధ్యక్షుడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేయబడిందని ఆయన తెలిపారు. మడకశిర తాలూకాలోని ఐదు మండలాల మాల సంఘ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. సంఘానికి చెందిన కార్యకర్తలు, నాయకులు, యువజన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది.సభలో మాల సంఘం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించనున్నారు. ముఖ్యంగా కుల ధ్రువీకరణ పత్రాల జాప్యం, సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న అవరోధాలు, విద్యా మరియు ఉద్యోగ అవకాశాల్లో అన్యాయాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తపరచనున్నారు. ఈ అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడిని కోరనున్నారు. "సభను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి మండల సభ్యుడు చురుకుగా పాల్గొనాలి. ఇది మన సమస్యల పరిష్కారానికి కీలకమైన వేదిక" అని గోవిందరాజు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు కూడా ఈ సమావేశంలో పాల్గొని, సంఘం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రేపు మధ్యాహ్నం 12 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది.

## ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):** కె. నాగలాపురం గ్రామంలో నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. వృద్ధులు, వికలాంగులు, తదితరులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరంతరాయంగా చేరేటట్లు ఉండాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, విద్యార్థుల అవసరాలు, వసతులపై అధ్యాపకులతో చర్చించారు. గ్రామ దేవాలయమైన మరెమ్మవ్వ ఆలయాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు.నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు, మినీ గోకులం షెడ్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే గ్రామంలో పలుచోట్ల పర్యటించి, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, లైటింగ్ మౌలిక వసతులు సంబంధించిన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ప్రజలతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య పథకాలైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, మహిళలకు స్త్రీశక్తి ఉచిత బస్ ప్రయాణం, రైతు భరోసా పథకం, వైద్య సేవలు మరియు ఇతర సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ పథకాలు ప్రతి అర్హుడికి చేరేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కొండన్నగౌడ్, టీడీపీ కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.


# నెల్లూరు లో నాలుగో సింహం లేచింది పోలీసు యాక్షన్ స్టార్ట్



**డిసెంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** కాలర్ ఎగరేసే పేరుమోసిన రౌడీ షీటర్లును నెల్లూరు నగర వీధుల్లో వూరేగింపు ఇకపై మళ్ళీ నేరాలు చేస్తే ఖబడ్దార్ నెల్లూరు సెంటర్ నుండి గాంధీ బొమ్మ వరకు రౌడీ షీటర్లను నడిపించిన పోలీసులు నెల్లూరుజిల్లా ఎస్పీ అజిత పై జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు వర్షం ఇప్పటి వరకు నెల్లూరు పోలీసు ఓ ఎత్తు ఇక పై మరో ఎత్తు..పోలీసుల పై పెరిగిన గౌరవం ఈ ఒక్క చర్యతో జిల్లా లో నేరగాళ్ళు,రౌడీలు,గూండాల గుండెల్లో గుబులు ఇప్పటి వరకు నేరగాళ్లకు వార్నింగ్, కౌన్సిలింగ్ లే ఇక కర్ర క్యారియింగ్ లే..పోలీసు కోటింగ్ లే నెల్లూరు లో నేరగాళ్ళు కత్తి వదిలేయండి లేకుంటే కౌంట్ డౌన్ స్టార్ట్ అయినట్టే నెల్లూరు జిల్లా చరిత్రలో గుర్తుండి పోయే దినం ప్రజల మీద కత్తులు దూసారు,పోలీసుల పై కత్తి దూస్తే. నెల్లూరు నగరంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది, నెల్లూరు నగరవ వ్యాప్తంగా ఉన్న పోలీసు సర్కిల్స్ లో పదే పదే నేరాలు చేస్తూ పోలీసులకు ప్రజలకు తలనొప్పిగా మారిన సుమారు 50 మంది రౌడీషీటర్లను నగర వీధుల్లో బహిరంగంగా నడిపించారు, గత కొన్ని నెలలుగా నెల్లూరు నగరంలో వరుస హత్యలు నేరాలు జరుగుతుండడం కొన్ని సందర్భాల్లో నేరగాళ్లు ఏకంగా పోలీసులపైనే హత్యాయత్నాలకు పాల్పడడంతో పోలీసులు సీరియస్ అయ్యారు, నెల్లూరు జిల్లా లో నేరాలు అరికట్టేందుకు గట్టిగా చర్యలు చేపడుతున్న జిల్లా ఎస్పీ అజిత మరో అడుగు ముందుకు వేశారు,ఈ నేపథ్యంలో ముఖ్యంగా నెల్లూరు నగరంలో రౌడీ షీటర్లుగా ఉంటూ పదేపదే నేరాలకు పాల్పడుతున్న కొందరిని గుర్తించి వారిని నగరం నడిబొడ్డున ఉన్న విఆర్సి సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్రధాన రహదారిలో నడిపిస్తూ ఇంకెవరైనా తప్పులు చేయాలన్న నేరగాళ్ల పక్కన నిలబడాలన్న అసహ్యించుకునేలా లేదా భయపడేలా రౌడీ షీటర్ల ను నగర వీధుల్లో నడిపించారు,,పోలీసు యాక్షన్ లో ఇది కేవలం ఒక శాంపిల్ మాత్రమేనని ఇక మీదట ఎవరైనా నెల్లూరు నగరంలో నేరాలు చేయాలన్న కత్తి పట్టాలన్న ఒకటికి పది సార్లు ఆలోచించుకునేలా నేరగాళ్లపై ఉక్కు పాదం మోపేలా పోలీసు చర్యలు ఉండబోతున్నాయని సంకేతాలు తెలియచేశారు.. ఒకటవ, ఐదవ,ఆరవ పట్టణ పోలీస్ స్టేషన్స్ లలోని యాక్టీవ్ గా రిపీటెడ్ గా నేరాలు చేస్తున్న సుమారు 45 మందికి పైగా నేరగాళ్ల ను నడిపించిన ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సీఐ కోటేశ్వరరావు,ఐదో పట్టణ సీఐ వెంకటేశ్వరరావు ఆరో పట్టణ సీఐ సాంబశివరావు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా పింఛన్లు
అన్ని సంక్షేమ పథకాల అమలులో రికార్డులు సృష్టిస్తున్న ఏపీ
భారీ బడ్జెట్ అయినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు అనుభవంతో పటిష్టంగా అమలు
ముత్తుకూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
జోరువానలోనూ తాళ్లపూడి పంచాయతీ కప్పలదొరువు, మల్లూరులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన సోమిరెడ్డి



**డిసెంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి నెలా 38687 మందికి రూ. 16.73 కోట్లు, జిల్లాలో 304117 మందికి 132.44 కోట్లు పింఛన్ల పంపిణీ జరుగుతోంది. దేశంలో ఈ స్థాయిలో ప్రజలకు పింఛన్లు పంపిణీ చేసే మరో రాష్ట్రం లేదు. ఏపీలో పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చుపెడుతున్నారు. వృద్ధులు, వితంతువులు రూ.4 వేలు, దివ్యాంగులు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వారు రూ.15 వేలు చొప్పున పింఛన్ అందుకుంటున్నారు. మహారాష్ట్ర లాంటి పెద్ద రాష్ట్రంలో పింఛన్ల కోసం కేవలం రూ. 8 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. పేదలకు అండగా నిలవడమే లక్ష్యంగా సామాజిక పింఛన్లకు సీఎం చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. తెలంగాణలో రూ.2 వేలు, మహారాష్ట్రలో రూ.1,200 తమిళనాడులో రూ.1000, కర్నాటకలో రూ.600 మాత్రమే పింఛన్ గా అందుతోంది. దీపం పథకంలో భాగంగా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంలో రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందుతోంది.గత ప్రభుత్వ హయాంలో రైతులకు కేవలం రూ.13500 మాత్రమే ఇచ్చారు. వైసీపీ పాలనలో ఒక బిడ్డకు మాత్రమే అమ్మఒడి ఇవ్వగా, కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ఎంత మంది బిడ్డలుంటే అందరికీ ఇస్తున్నాం. గిరిజనులు గతంలో ఒక బిడ్డను మాత్రమే స్కూలుకు పంపే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఎక్కువ మంది పిల్లలను స్కూలుకు పంపుతుండటం సంతోషదాయకం. మత్స్యకారులకు వేట విరామ భృతి గతంలో రూ.10 వేలు ఇస్తుండగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.20 వేలకు పెంచింది. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. భారీ బడ్జెట్ అయినప్పటికీ చంద్రబాబు నాయుడు తన అనుభవంతో ఈ పథకాలన్నింటిని అమలు చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు ఇవ్వడంతో పాటు పింఛన్ల కోసం రూ.2700 కోట్లు పంపిణీ చేయడం ఆషామాషీ కాదు. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో గిరిజనులు, దళితులు పక్కా ఇంటికి రూ.2.30 లక్షలు ఇస్తుంటే వైసీపీ ప్రభుత్వంలో రూ.1.80 లక్షలకు తగ్గించారు. కేంద్రం ఇచ్చే నిధులకు మాత్రమే పరిమితం చేసి, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయికి ఇవ్వకపోగా జగనన్న కాలనీల పేరుతో హడావుడి చేశారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక గిరిజనులకు రూ.2.55 లక్షలు, దళితులు, బీసీలకు రూ.2.30 లక్షలకు పెంచారు. కొత్తగా 5 లక్షల ఇళ్లు మంజూరు చేస్తున్నారు.నాణ్యతతో ఇళ్ల నిర్మాణం జరుగుతుంది.

# విపిఆర్ నేత్ర శిబిరం పట్ల ప్రజల్లో విశేష స్పందన....







**ఉదయగిరి డిసెంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విపిఆర్ నేత్ర బస్సు శిబిరం పట్ల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, మాజీ జడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో సోమవారం జరిగిన వి పి ఆర్ నేతల బస్సు శిబిరం కార్యక్రమంలో టిడిపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. వరికుంటపాడు మండలంలో నిర్వహించిన విపిఆర్ నేత్ర కార్యక్రమంలో 5700 మందిని పరీక్షించగా అందులో 3500 మందికి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఉదయగిరి మండలంలోని పంచాయతీల్లో జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బయన్న, వి పి ఆర్ ఫౌండేషన్ ఆర్గనైజర్ శంకర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చైతన్య ఎడ్యుకషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ.

**రుద్రవరం డిసెంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల ప్రకారం మరియు నంద్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, (దిశ ఆదేశాల ప్రకారము ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్య ఎడ్యుకషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వివిధ కమ్యూనిటీ ల సహకారంతో హెచ్ఐవి ఎయిడ్స్ పై ర్యాలీ మానవహారం ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం రుద్రవరం వైద్య అధికారి ర్యాలీ నీ ప్రారంభించారు. అనంతరం హెచ్ ఐ వి ఎయిడ్స్ పై ముఖ్యంగా యువత ను దృష్టి లో ఉంచుకుని అవగాహన చేపడుతున్నామని అన్నారు. ఆటో సర్కిల్ లో మానవహారం , ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెచ్ ఐ వి ఏ విదంగా వస్తుంది,పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి మందులు ఎక్కడ దొరుకుతాయి, హెచ్ ఐ వి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చు అనే విషయాలపై వివరించారు. 2017 హెచ్ఐవి యాక్ట్, హెచ్ఐవి సమాచార నెంబర్ టూల్ ఫ్రీ 1097 పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, రుద్రవరం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## పట్టణం వీధులలో కుక్కల, ఆవుల నుండి ప్రజలకు రక్షణ కల్పించండి.



**ఎమ్మిగనూరు డిసెంబర్ 01(ప్రజా జ్యోతి ):** పట్టణం లొ అన్ని వీధులలో మరియు రహదారులపై కుక్కల బెడద ఎక్కువగా ఉంది. అలాగే ఆశ్రమం లేని ఆవుల అడ్డంకి ఎక్కువ. వీటి కారణంగా పట్టణం ప్రజలంతా అనేక రకాల కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారు. కనుక ఎమ్మిగనూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వాటిని సరైన చోటుకు తరలించి, నగర ప్రజలను కష్టనష్టాల నుండి విముక్తి కలిగించాలని ఎమ్మిగనూరు పట్టణం మున్సిపల్ కమిషనర్ కి మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న వినతి పత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ డా.బారికి చంద్రశేఖర్ ఏసేబు, అనీఫ్, జయన్న పాల్గొని విజయవంతం చేశారు.

## మా సమస్యకు పరిష్కారం చూపండి...మహా ప్రభో

**తహసిల్దార్ కి వినతి పత్రం అందించిన నీలాపురం గ్రామ రైతులు**



**దువ్వూరు, డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల మండలం నీలాపురం గ్రామ రైతులందరూ కలిసి తమ సమస్యలు గురించి సోమవారం తహసిల్దార్ వారి కార్యాలయంలో వినతి పత్రం రూపంలో తహసిల్దార్ సంజీవరెడ్డికి అందించారు.వివరాల్లోకెళ్తే నీలాపురం గ్రామ రెవెన్యూ పొలం నందు తాండ వైపు దగ్గర కొంతమంది 301 సర్వే నెంబర్ లో కొన్ని నెలలుగా గ్రావెల్ తోలుతున్నారని.దాని వలన పెద్దగుంత ఏర్పడి తెలుగు గంగ వాటర్ లీకు అయి ఆ గుంతలో నుండి నీరు వస్తున్నాయి అన్నారు. దీని వలన జేష్ఠది సుబ్బరాయుడు అనే రైతు ఆ నీటిని రోడ్డుకు గండి పెట్టి పైపు వేసి మిగతాం పోలాలపై మీద వదులుతున్నాడని.దీని వలన చాల మంది రైతులు పంటలు నీరు ఎక్కువ కావడంతో పంటలు దెబ్బతింటున్నయిన్నారు.గతంలో ఎప్పుడు ఈ విధంగా నీరు వచ్చేవి కావు అన్నారు.నీరు గండి పూర్చి,గ్రావెల్ తవ్వకాలకు అడ్డుకట్ట వేసి తమ సమస్యకు పరిష్కారం చేయాలనీ నీలాపురం గ్రామ రైతులు తహసీల్దార్ సంజీవ రెడ్డిని కోరారు.

## నెల్లూరు మండలాలను తిరుపతిలో ఎందుకు కలి పారు



**డిసెంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** ఎవరి కోసం నెల్లూరు ను విభజించి నష్టపరుస్తున్నారు. జిల్లాలోని మంత్రులుఅనం రామ నారాయణ రెడ్డి. పొంగురు నారాయణ ప్రజలకు జవాబు చెప్పాలి. మూలాపేటలో సహచరుల సమావేశంలో బిజెపి నేత మిడతల రమేష్ డిమాండ్.. సోమశిల -కండలేరు ఇంటర్ లింక్ అంతరాష్ట్ర ప్రాజెక్టులు. కండలేరు డ్యాము ను వేరు చేస్తే నీటి నిర్వహణ.రెవెన్యూ నిర్వహణ లలో సమస్యలు తలెత్తుతాయి. వందల సంవత్సరాలుగా కండలేరు నదిపై ఉన్న రిపేరియల్ రైట్స్ పొందిన పొదలకూరు మనుబోలు రైతుల హక్కుల హరింపబడతాయి. రాపూర్ కలువాయి సైదాపురం లలో ప్రభుత్వ భూములు అటవీ సంపద. సహజ వనరులు. కమర్షియల్ పంటలు అధికం. నెల్లూరు జిల్లా ప్రజలు వాటిని ఎందుకు కోల్పోవాలో మంత్రులు జవాబు చెప్పాలి.. నెల్లూరును రాయలసీమ జోన్ లో కలపడం సమంజసం కాదు. కరువు సమయంలో రాయలసీమ నుండి ఒక్క టీఎంసీ నీరు కూడా సోమశిల అందలేదు. శ్రీశైలం జలాలు పోతిరెడ్డిపాడు నుండి చేసిన 120 టీఎంసీల కేటాయింపులలో ఒక్క టీఎంసీ కూడా నెల్లూరు జిల్లాకు కేటాయించలేదు. అంతర్రాష్ట్ర ఒప్పందాలను గౌరవించి కండలేరు నుండి కరువు సమయం లోను చెన్నైకి త్రాగునీరు అందించిన మనస్తత్వం కలిగిన వారు నెల్లూరు వారు. విభజన చేసే మండలాలను నెల్లూరులోనే కలపాలి. నెల్లూరు అమరావతి జోన్ లో కలపాలి. ఈ సమావేశంలో నరాల సుబ్బారెడ్డి. అల్లూరు నాగేంద్ర సింగ్. నీలిశెట్టి లక్ష్మణరావు. మురగా నరేష్. జె.శ్రీకృష్ణ. ఆదినారాయణ.. పరిటాల వెంకటకృష్ణ. అరిపినేటి నరసయ్య. రాఘవేంద్ర. చిట్టిబాబు. శ్రీనివాసులు. కళ్ళు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రబి పంటలకు బీమా నమోదు చేసుకోండి

**మండల వ్యవసాయ అధికారి - అమర్నాథ్ రెడ్డి**



**దువ్వూరు,డిసెంబర్ 01( ప్రజా జ్యోతి )** రబి పంట కాలంలో సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటల బీమా చేసుకునే దానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది.కావున దువ్వూరు మండలంలోని రైతులందరూ రబీలో సాగు చేసిన పంటలైన మినుము, జొన్న, సెనగ ప్రొద్దుతిరుగుడు, నువ్వులు వేరుశనగ ,పెసర మరియు ఎండా కారు వరి పంటలకు పంటల బీమా చేసుకునే అవకాశం ఉన్నది. సంబంధిత రైతు సేవా కేంద్రం దగ్గరికి వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఉద్యాన సహాయకులు దగ్గర పంట ధ్రువీకరణ పత్రం పొంది పొలం యొక్క వన్-బి,ఆధార్, బ్యాంకు,పాస్ బుక్ తీసుకొని దగ్గర్లోని మీసేవ కేంద్రంలో రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు.

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

రైతు సంక్షేమమే లక్ష్యం: చంద్రపడియలో ఎరువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

రైతు అభ్యున్నతే మా ధ్యేయం - సబ్సిడీ యూరియా పంపిణీ కార్యక్రమంలో కాకర్ల సురేష్..!




**వింజమూరు డిసెంబర్ 1( ప్రజా జ్యోతి న్యూస్ వెంకట్)** వింజమూరు మండలంలోని చంద్రపడియ గ్రామంలో రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎరువుల పంపిణీ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు పాల్గొని, గ్రామ రైతులకు అవసరమైన యూరియా ఎరువులను స్వయంగా వారి చేతుల మీదుగా అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ“రైతు అంటే దేశాన్ని పోషించే అన్నదాత. వారి సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉంటుంది. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా, విత్తనాలు మరియు ఎరువులను సబ్సిడీ ధరలతో రైతుల చెంతకు చేరుస్తున్నాం” అని తెలిపారు. అదే విధంగా, అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రెండో విడతగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో ?7 వేల రూపాయలను జమ చేయడం ద్వారా వారి పంట సాగు అవసరాలకు కొంతమేరా భరోసా కల్పించినట్లు చెప్పారు.రైతు సంక్షేమం కోసం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు అనేక పునర్నిర్మాణ, అభివృద్ధి, సబ్సిడీ కార్యక్రమాలను ప్రవేశపెట్టి, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా నిరంతరం కృషి చేస్తున్నారని కూడా ఎమ్మెల్యే పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రైతన్నల అభ్యున్నతే లక్ష్యంగా తీసుకున్న సంస్కరణలు గ్రామీణ ప్రాంతాల్లో మంచి స్పందనను పొందుతున్నాయని, భవిష్యత్తులో మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలను అందించేందుకు శ్రమిస్తామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హామీ ఇచ్చారు.

# జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వికలాంగుల ఆదరణ సేవ సమిత్ అధ్యక్షులు:

జజ్జూరి మరియదాసు:



**శిరివెళ్ళ : డిసెంబర్ 1- ప్రజా జ్యోతి - చెన్నూరు గ్రామం** నంద్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రంను వికలాంగుల ఆదరణ సేవా సమిత్ అధ్యక్షులు జజ్జూరి మరియదాసు అందజేశారు. నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట సారీస్ కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక లాంగులు 2016 చట్టంలో వెలువడిన ఎన్నో అంశాలు ఉన్నాయని, కానీ ప్రభుత్వాలు పాలకులు అధికారులు నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్క రాయితీ దివ్యాంగులకు అందడం లేదు అని అన్నారు. కావున ఈరోజు సోమవారం ఒకటవ తేదీ నంద్యాల జిల్లాలో నిర్వహించిన దివ్యాంగులకు బస్సు పాస్ కన్స్ట్రక్షన్ తో ఉన్నది వాటిని పూర్తిగా ఎత్తివేసి సకలాంగులైన మహిళలకు ఫ్రీ బస్సు ఎలాగా ఇచ్చారు, అలాగనే దివ్యాంగులకు ఫ్రీగా జీవితకాలం టికెట్ లేకుండా కొనసాగించాలని నిరసన తెలియజేశారు. అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు జజ్జూరి మరియదాస్, ఎన్నో సుధాకర్, అబ్దుల్ రహమాన్ బాల ఎల్లప్ప, కొత్తూరు సత్తార్, తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల సేవ లో యువ నాయకుడు మారినేని...

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన యువనేత మార్నేని రామకృష్ణ ...





**వరికుంటపాడు డిసెంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** వరికుంటపాడు మండలంలోని తూర్పు రంగు దొడ్ల గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నాయకుడు మారినేని రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు ప్రజల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మాకు ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ జరగటం ద్వారా మా యొక్క కుటుంబ పోషణకు ఎంతగానో ఉపయోగపడుతుందని వృద్ధులు మహిళలు వితంతువులు కొనియాడారు. కుటుంబ పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా నగదు కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు మారినేని రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రజల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్థానిక సచివాలయం సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు నగదు అందించడం జరుగుతుందని అన్నారు. ఎంతోమంది అభాగ్యులకు, మహిళలకు వితంతువులకు వికలాంగులకు వివిధ కళాకారుల కు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు కుటుంబాన్ని ఆదుకుంటుందని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్, వంటి సంక్షేమ కార్యక్రమా లు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. మా గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరగడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో అంతర్గత సిమెంట్ రోడ్లు అత్యధికంగా 35 లక్షల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు.అలాగే ఎన్నో ఏళ్ల నాటి పశు వైద్యశాల కల శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి స్థానిక మంత్రివర్యులు అచ్చం నాయుడు ద్వారా ప్రస్తుతం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఆమోదం కొరకు ఉందని త్వరలోనే స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో మంజూరు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఎస్సీ కాలనీలోని డ్రైనేజీ సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని త్వరలోనే పరిష్కారం దొరుకుతుందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎన్నో ఏళ్ల నాటి ఉప్పవాగు బ్రిడ్జ్ తెలుగుదేశం పార్టీ హయాంలోనే నిర్మించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో విద్యుత్ సబ్స్టేషన్, ప్రభుత్వ వాటర్ ప్లాంట్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ హయాంలోనే మంజూరు అయ్యాయి అని గుర్తు చేశారు.గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అని అంటే అది కేవలం ఒక తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతుందని ఇది ప్రజలందరూ గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామంలోని ప్రజలందరూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని కోరారు. తద్వారా గ్రామంలో అభివృద్ధి అలాగే ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత చెరువు చేయడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది హార్టికల్చర్ అసిస్టెంట్ శిరీష తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అవగాహన ర్యాలీ.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 1.** ప్రతీ ఏటా డిసెంబర్ ఒకటిన జరిగే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పాలకొల్లు లోని ఏ.ఎస్.ఎన్.ఎం. కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -1, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఎయిడ్స్ అవగాహన ర్యాలీ జరిపారు. ర్యాలీ ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి మాట్లాడుతూ, యువతలో ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమన్నారు. దానికి సంబంధించిన అపోహలను తొలగిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించవలసిందిగా ఆమె పిలుపునిచ్చారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ, ఎయిడ్స్ నివారణకు సంబంధించి జాగ్రత్తలు, సురక్షిత జీవన శైలులు, పరీక్షల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎన్ఎస్ఎస్ బాధ్యతల్లో ఒకటని తెలిపారు. ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై ప్రధాన రహదారుల గుండా సాగి, ప్రజలకు “ఎయిడ్స్ అవగాహనే రక్షణ”, “జ్ఞానం రక్షణకు ఆయుధం”, “ఓపిక, అవగాహన, సహకారం” వంటి నినాదాలతో చైతన్యం కల్పించింది. విద్యార్థులు ప్లకార్డులు, పోస్టర్ల ద్వారా సామాజిక బాధ్యతను చాటారు.రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ పి జోష్నా మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష లేకుండా సమాన హక్కులు, గౌరవం ఇవ్వాలనీ, సమాజం వారి పట్ల మానవతా దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ కె భద్రాచలం, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యామిని, తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, ఇతర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ సరఫరాకు అడ్డుకట్టు వేయండి...

విద్యార్థుల భవిష్యత్తును కాపాడండి..

వైఎస్ఆర్సిపి మండల యువత..

అధ్యక్షుడు చంద్ర నారాయణస్వామి



**మర్రిపాడు డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రమైన మర్రిపాడు వ్యాప్తంగా గంజాయి ,డ్రగ్స్ సరఫరా నిర్మూలించాలని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి. విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు, మర్రిపాడు తహసీల్దారు అనిల్ కుమార్ యాదవ్ సోమవారం వైస్సార్సీపీ మండల యువత,విద్యార్థి కమిటీ ల ఆధ్వర్యంలో వినతి అందజేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ మండల యువత,విద్యార్థి అధ్యక్షులు చంద్ర. నారాయణస్వామి, గంగినేని. విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల గంజాయి,డ్రగ్స్ మాఫియా వల్ల బలైన పెంచలయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం.మర్రిపాడు మండలంలో కూడా చాప కింద నీరులా గంజాయి,డ్రగ్స్ విచ్చలవిడిగా ప్రభలుతుందన్నారు.ముఖ్యంగా అమాయకులైన యువత,విద్యార్థులు దీనికి అలవాటు లోనై నిండు ప్రాణాలు తీసుకుంటున్నాను వెంటనే గంజాయి,డ్రగ్స్ మాఫియాని ఈ ప్రాంతంలో అరికట్టకపోతే,నెల్లూరు లో లాగానే ఇక్కడ కూడా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు కనుక ప్రభుత్వం దీనిపైన దిష్టి పెట్టి అమాయకులైన విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని ఆయన ధ్వజమెత్తారు గంజాయి ,డ్రగ్స్ సరఫరా చేసేవాళ్ళ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని, ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో నర్సయ్య,సింహాద్రి,రంగస్వామి,బాల మురళి తదితర యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇళ్ళు లేని పేదలకు ప్రభుత్వం గుడ్ న్యూస్.......

అర్హులైన లబ్దిదారులు నూతన ఇళ్ళు నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 14 వరకు పొడిగింపు....



**ఉదయగిరి డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్ వెంకట్)** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి లినారా చంద్రబాబు నాయుడు, పిలుపు మేరకు ఉదయగిరి శాసనసభ్యులు గౌరవనీయులు కాకర్ల సురేష్ నాయకత్వంలో పేదలకు గూడు కల్పించడమే లక్ష్యంగా గృహ నిర్మాణాల కొరకు గ్రామంలో కూటమి నాయకులు భాగ్యస్వాములై ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు లబ్ధిదారులను గుర్తించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారిని సంప్రదించి ప్రతి లబ్ధిదారునికి ఇళ్లు మంజూరు కు కృషి చేయవలసిందిగా కోరుకుంటున్నాను. కాబట్టి ప్రతి ఒక్కరు మన మండలంలో ఉండే నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి లబ్ధిదారునికి ఇల్లు నిర్మించు కునేందుకు తమ వంతు కృషి చేయవలసిందిగా కోరుకుంటున్నాను.

## విశాఖపట్నం బస్సు సర్వీస్ ను కొనసాగించాలని.... వినతి పత్రం అందసేచిన...

జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్..



**ఉదయగిరి డిసెంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి నుండి విశాఖపట్నం కి వెళ్లే ఆర్టీసీ బస్సును రద్దు చేయాలని చూడడం దారుణమని దానిని అలాగే కొనసాగించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్ డిమాండ్ చేశారు. ఉదయగిరి ప్రాంతంలో ఉన్న ప్రజలు ఎక్కువమంది వలసలు వెళ్లి వేరే ప్రాంతాలకు పోయి సంపాదించుకుని జీవించే పరిస్థితి ఉంది కాబట్టి ఇటువంటి లాంగ్ సర్వీసులను రద్దు చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. ఈ సర్వీసును రద్దు చేయకుండా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ జోక్యం కలిగించుకొని దీనిని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

## నౌడు వెంకట రమణ అక్రమ అరెస్ట్ హేయమైన చర్య



**పోదూరు,డిసెంబర్ 1,ప్రజాజ్యోతి న్యూస్ (కేకే ఆర్ వెంకట్ ).**రాష్ట్ర వైసిపి బిసి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వెంకట రమణను హౌస్ అరెస్టు చేయడం హేయమైన చర్య అని వెనుకబడిన ఇతర కులాలకు ఇచ్చిన హామీలను అమలు చేయమని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నౌడు వెంకట రమణను హౌస్ అరెస్టు చేస్తారా అని వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లా పోదూరు మండలం రావిపాడు లో ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పర్యటనైతే రాష్ట్ర వైసిపి బిసి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వెంకట రమణ ను హౌస్ అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసం ఆయన విమర్శించారు. బిసి లకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ ఒక్కటి ఆమలు చేయడం లేదని,నిన్న ఇచ్చిన ప్రెస్ మీట్ ప్రకారం ఈరోజు న్యూస్ పేపర్లో వచ్చిన న్యూస్ ని ఆధారంగా చేసుకుని వెంకట రమణ ను అభద్రతా భావంతో హౌస్ అరెస్టు చేయడం హేయమైన చర్యగా రుజువు చేస్తుందన్నారు. వెనుకబడిన ఇతర కులాలకు సమ న్యాయం చేసే నిజమైన నాయకుడు బిసిలు అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు..బ్యాక్ బోన్ క్లాసెస్ అని చెప్పిన నాయకుడు బిసి లకు వెన్నంట ఉండే నాయకుడు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే నని మల్లికార్జునుడు మరోసారి కూటమికి గుర్తుచేసారు.

# ఎయిడ్స్ పై అవగాహన అవసరం:

డాక్టర్ ముకేశ్
డాక్టర్ ఆంజనేయులు




**శిరివెళ్ళ : డిసెంబర్ 1 – ప్రజా జ్యోతి –** స్థానిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముకేశ్ మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన మరియు వ్యాధి నిర్మూలన పై విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు . ఎయిడ్స్ రోగులపై వివక్ష చూపరాదని , ఎయిడ్స్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. హెచ్ఐవి సోకిన వ్యక్తి యొక్క కొన్ని శరీర ద్రవాలతో, సంపర్కం ద్వారా హెచ్ఐవి వ్యాధి వ్యాపిస్తుందని రక్తము, వీర్యము, యోనిద్రవము ,ఆనల్ ద్రవము, తల్లిపాలు, అరక్షిత సిరంజీలు లాంటి ద్వారా వ్యాపిస్తుందని మరియు హెచ్ఐవి ఉన్న తల్లులు తల్లిపాలు ఇవ్వడం సమయములో వైరస్ సంక్రమింప వచ్చని కానీ సరైన చికిత్సతో ఈ ప్రమాదాన్ని తగ్గించవచ్చు అన్నారు హెచ్ఐవి సంక్రమణల ప్రమాదాన్ని తగ్గించడానికి కండోమ్ లను ఉపయోగించ డము లైంగిక భాగస్వాముల సంఖ్యను పరిమితం చేయడము సురక్షిత ఇంజక్షన్ తీసు కోవడం చేయాలన్నారు. హెచ్ఐవికి చికిత్స లేదు కానీ హెచ్ఐవి ఉన్నవారు సరైన చికిత్సతో (ఎఆర్టి) ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించగలరని తెలిపారు. సరైన చికిత్స ఇతరులకు హెచ్ఐవి వ్యాప్తి చెందే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది అన్నారు. హెచ్ఐవి అనేది రోగనిరోధక వ్యవస్థను దాడి చేసే తీవ్రమైన ఇన్ఫెక్షన్ అని అయితే సరైన చికిత్సతో హెచ్ఐవి సోకిన వ్యక్తులు తరచుగా ఇన్ఫెక్షన్ లేని వ్యక్తి జీవించేంతకాలం జీవించగలరని తెలిపారు తదనంతరము సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య సిబ్బందిచే ఎయిడ్స్ మరియు ఇతర మహమ్మారులను అంతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానని అందరి సమక్షంలో ఆత్మ సాక్షిగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ కాలేజీ బయో కెమిస్ట్రీ లెక్చరర్ విక్టర్ మరియు జి టి ఆర్ కాలేజీ విద్యార్థులు పి హెచ్ ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవి కిషోర్. ఎయిడ్స్ అండ్ హెచ్ఐవి ప్రాజెక్ట్ మేనేజర్ ఎన్ఎస్ వర్ధనాచారి మరియు ఏఎన్ఎం కౌన్సిలర్ హెచ్ఐవి ఎయిడ్స్ డిపార్ట్మెంట్ మేరీ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**రుద్రవరం డిసెంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం రుద్రవరంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా 1వ తేదీనే ఇంటివద్దకే పెన్షన్లు అందిస్తున్నామని, గత ప్రభుత్వ హయాంలో గందరగోళంగా మారిన వ్యవస్థను గాడిలో పెట్టామని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీ ఉదయాన్నే లబ్ధిదారుల చేతికి పెన్షన్ అందిస్తున్నామని, దీంతో రాష్ట్రమంతటా పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. రుద్రవరం మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఇందులో భాగంగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి దాదాపు రూ. 3 కోట్ల 19 లక్షల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే తెలిపారు. శ్రీరంగాపురం గ్రామానికి 40 లక్షలు, ఎల్లవత్తుల గ్రామానికి 42 లక్షలు, చిన్న కంబలూరు, పెద్ద కంబలూరు, రుద్రవరం ఫేజ్-2 లో ఒక్కో గ్రామానికి రూ. 42 లక్షల చొప్పున, తిప్పారెడ్డిపల్లి, ముత్తులూరు ఒక్కో గ్రామానికి 36 లక్షల చొప్పున, ఆర్. నాగులవరం గ్రామానికి 39 లక్షలు కేటాయించినట్లు ఆమె వివరించారు. ఉపాధి హామీ పథకం కింద రుద్రవరం మండలంలో రోడ్ల నిర్మాణానికి మొదటి విడతలో రూ. 2.68 కోట్లు, రెండవ విడతలో రూ. 1.96 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే తెలుగు గంగ ప్రాజెక్టు కింద పంట కాలువలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, దాదాపు రూ. 100 కోట్లతో ఆ పనులు చేపట్టేందుకు మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. రేపు జరగబోయే సమావేశంలో నీటి విడుదల, పంటల సాగుపై స్పష్టత వస్తుందని, రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు కేవలం బురదజల్లే రాజకీయాలు చేస్తున్నాయని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్వి రంగయ్య, పోలా గురుమూర్తి, ఎర్రం ప్రతాపరెడ్డి, కొమ్మలపాటి రాజారావు, అల్లడి శేఖర్, బండారు బాలరాజు, జంగా వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్ యాదవ్, కోరే సంజీవ రాయుడు, ముత్తలూరు నాగేశ్వర రెడ్డి, పలువురు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికే నా మొదటి ప్రాధాన్యత..

.మాస్టారు బద్దే నాయక్.
ప్రాథమిక పాఠశాలకు శాశ్వత తాగునీటి పరిష్కారం చూపిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్.
బద్దే నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల బృందం.



**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** శెట్టూరు మండలం చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సమస్యకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ శాశ్వత పరిష్కారం చూపారు. సోమవారం ప్రాథమిక పాఠశాలలో బోర్ వేయించగా రెండున్నర ఇంచుల నీరు సమృద్ధిగా పడ్డాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఏళ్ల తరబడి విద్యార్థినీ,విద్యార్థులకు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతుండేవారని,దాదాపు పాఠశాలలో వంద మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారని. ఈ సమస్య పై ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ దృష్టికి తీసుకెళ్లగా తన సొంత నిధులతో బోర్ వేయించేందుకు ముందుకు వచ్చారు. నేడు బోర్ వేయించగా రెండున్నర ఇంచులు పడ్డాయని తెలిపారు. అడిగిన వెంటనే స్పందించి శాశ్వత సమస్య పరిస్కారం చూపిన మాస్టారు బద్దే నాయక్ సేవల పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మరియు ఉపాధ్యాయు లు చాపిరి తిప్పేస్వామి, రవి, ఈశ్వరమ్మ, శ్రీలక్ష్మి, గ్రామస్తులతో పాటు,విద్యార్థినీ,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అభినందించిన మండల విద్యా శాఖ అధికారులు మండల విద్యాశాఖధికారులు శ్రీధర్ గారు, వాణిదేవి గారు కాంప్లెక్స్ చైర్మన్ భాస్కర్,గ్రామ సర్పంచ్, ప్రజలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మాస్టారు బద్దే నాయక్ మాట్లాడుతూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాఠశాల సమస్య వివరించారని, గతంలో కూడా నీటి సంపూను నిర్మాణం చేసా అన్నారు .ప్రస్తుతం తాగునీరు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని విషయం తెలపగానే శాశ్వతంగా పరిష్కారం చూపాలని నిర్ణయించుకుని బోర్ వేయించాను,దేవుడి దయవల్ల సమృద్ధిగా నీరు పడటం ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. నా మొదటి ప్రాధాన్యత విద్య,వైద్యం అని మరొక్కసారి బద్దె నాయక్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# నిరుద్యోగ భృతి హామీనీ అమలుచేయాలి



**బద్వేల్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా అడుగులేస్తున్నదని, దీనివలన ప్రభుత్వ కొలువులు కనుమరుగయ్యే అవకాశం ఉన్నదని ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శిలు రామకృష్ణ, శంకర్ తెలిపారు. సోమవారం బద్వేల్ సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ఏరియా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగలం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చారని, అందులో భాగంగానే 20 లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేస్తామని, మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందజేస్తామని ఇచ్చిన హామీని అటకెక్కించారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం గడిచిన నిరుద్యోగుల సమస్యల గురించి ఆలోచన చేయకుండా వ్యవస్థలను ప్రైవేటీకరణ వైపు తీసుకువెళ్ళే దిశగా అడుగులేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి హామీ కల్పించాలని లేదా నిరుద్యోగ భృతి మూడు వేల రూపాయలు ఇవ్వాలని, పోలీస్ శాఖలో ఎంపికైన వారికి తక్షణమే ట్రైనింగ్ మొదలుపెట్టి ఉద్యోగం లోకి తీసుకోవాలని, గ్రంథాలయ శాఖలో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేయాలని, అమరావతి రాజధానిని ఫ్రీజోన్ గా ప్రకటించి 26 జిల్లాల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య గా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.


## పింఛన్‌ల ఘనత టీడీపీదే...

మాజీ జడ్పీటీసీ యామ గుర్రప్ప (రాయల్)



**శిరివెళ్ళ : డిసెంబర్ 1 – ప్రజా జ్యోతి –** పేదలకు పింఛన్ లను ప్రవేశపెట్టిన ఘనత టీడీపీ దేనని శిరివెళ్ళ మాజీ జడ్పీటీసీ యామ గురప్ప అన్నారు. శిరివెళ్ళ మండల కేంద్రంలోని స్థానిక తెలుగు పేటలో శిరివెళ్ళ మండల ఉపాధ్యక్షుడు కొండబోయిన బాల చంద్రుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ యామ గురప్ప పాల్గొని ఇంటింటికి తిరిగి వృద్ధులకు , వితంతువులకు మరియు వికలాంగులకు పెన్షన్ను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు కూటమి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి రాగానే వృద్ధులకు రూ. 4వేలు , దివ్యాంగులకు రూ. 6వేల పింఛన్ ఇస్తామని చెప్పి చెప్పిన మాట ను నిలబెట్టుకుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వానికి అండగా నిలబవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు , టీడీపీ కార్యకర్తలు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 31 మందికి సిఎం సహాయ నిధి రూ. 8,58,848 నగదు విలువగల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పితాని.



**పోడూరు,డిసెంబర్1,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలోని దారిద్ర్య రేఖ దిగువనున్న పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 31 మంది బాధితులకు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రూ. 8,58,848 నగదు విలువ గల చెక్కులను పోడూరు మండలం కొమ్ముచిక్కాల పార్టీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు ,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు .

## జీఎస్ డబ్ల్యూ ఎస్,డిప్యూటీ ఎంపీడీవో గా ప్రసాదరెడ్డి.



**రుద్రవరం డిసెంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్** మండలజిఎస్ డబ్ల్యు ఎస్,డిప్యూటీ ఎంపీడీవో గా ప్రసాదరెడ్డి సోమవారంబాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలూరు లో పి ఆర్ ఐ సబ్ డివిజన్ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న తనను ఉన్నతాధికారులు పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేయడంతో రుద్రవరం డిప్యూటీ జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించానని ఆయన తెలిపారు.

## యనమదల వద్ద పొంగి ప్రవహిస్తున్న నల్ల వాగు..



**చేజర్ల డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్** చేజర్ల మండలం లో గత మూడు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని యనమదల గ్రామ సమీపంలోని నల్లవాగు పొంగి ప్రవహిస్తోంది. బ్రిడ్జి పైన సుమారు ఐదు అడుగులు పైన నీరు ప్రవహిస్తుంది. దీంతో సోమవారం అయిదు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. తూర్పు కంభంపాడు, యనమదల, కోటి తీర్థం ,బిల్లుపాడు, కాకివాయి గ్రామాలకు రాకపోకలు ఆగిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మోటార్ బైకులు, కార్లతో పాటు ట్రాక్టర్లు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో ప్రతి ఏటా ఈ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారు. రెవెన్యూ ,పోలీస్ అధికారులు రాకపోకలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజాసేవే మాధ్యేయం... పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం..

ప్రతి అర్హుడుకి ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ..
అవ్వ తాతల మొహంలో ఆనందం వెల్లువ..
ఆత్మకూర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు..



**మర్రిపాడు డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రమైన మర్రిపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టిఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి ప్రధాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల.జనార్ధన్ నాయుడు, ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో మర్రిపాడులో ప్రతి ఇంటికి తిరిగి అవ్వ తాతలకు, దివ్యాంగులకు, వితంతువులకు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ ఆత్మకూర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ చెప్పిన మాట తప్పకుండా ఒకటో తేదీ 6 గంటలకే పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శాఖాపురం.సురేష్,గ్రామ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్. గౌస్ బాషాసిబ్బంది సచివాలయ సిబ్బంది సికిందర్ బాషా పింఛన్ పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సి ప్రకటించి వేతనాలు పెంచాలి

కార్మికుల సమస్యలపై కమిషనర్ కు వినతి.

**బద్వేల్ డిసెంబరు 1 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు మున్సిపల్ ఉద్యోగ- కార్మికుల సమస్యల పరిష్కారం కై యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కమిషనర్ కు బద్వేల్ మున్సిపల్ వర్కర్స్అ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సి కమిటీని నియమించి మున్సిపల్ కార్మికులం దరికీ జీతాలు పెంచాలని,2025 జూలైలో రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల పది రోజులు పారిశుధ్య కార్మికులు ఏడు రోజులు సమ్మెకాలపు జీతం చెల్లించేందుకు సంబంధించి జీవో జారీ చేయాలని,2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 11వ తేది వరకు జరిగిన మున్సిపల్ కార్మికుల 17 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలైన ఆప్కాస్ సంస్థ ద్వారా రిటైర్మెంట్ అవుతున్న కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 సం,, సర్వీస్ ఉంటే 75,000/- 10 సం,, కంటే ఎక్కువ సర్వీస్ ఉంటే ఏడాదికి 2,000/- రూపాయలు అదనంగా చెల్లింపుకు సంబంధించి జీవో జారీ చేయాలని,ఎక్స్ గ్రేషియా 5 లక్షల నుండి 7 లక్షలకు పెంపుదలకు జీవో జారీ చేయాలని,దహన సంస్కారాల నిధి 15వేల నుండి 20వేల కు పెంపుదలకు జీవో జారీ చేయాలని,పారిశుధ్య ఇంజనీరింగ్ విభాగ కార్మికులకు తల్లికి వందనంతో సహా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పర్మినెంట్ కార్మికులకు డిఏ బకాయిలు,



సరెండర్ లీవులు, లీవ్ ఎన్క్యాష్మెంట్ మంజూరు చేయాలని, కోవిడ్, అదనపు కార్మికులను ఆప్కాస్ సంస్థలో చేర్చాలని, 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి-సమాన జీతం చెల్లించాలి లేదా మున్సిపల్ డిపార్ట్మెంట్ 2013లో జారీ చేసిన జీవో ఆర్ టి నెంబర్ 1615 ప్రకారం పి అర్ సి జీతాలు డిఏ మధ్యంతర భృతి చెల్లించాలని, ఇంజనీరింగ్ విభాగ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించాలని, గ్రాడ్యుటీ చెల్లింపు, వయోపరిమితి 62 సంవత్సరాల కు పెంచాలని,సిక్ ,డెత్, రిటైర్మెంట్ అయిన వారి స్థానాల్లో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, పెరుగుతున్న పట్టణ విస్తీర్ణం జనాభాకనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, చట్టబద్ధమైన సెలవులు, రక్షణ పరికరాలు, భద్రతా సౌకర్యాలు సకాలంలో అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమం లో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్ష- కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, ఉపాధ్యక్షులు యువరాజు యూనియన్ అధ్యక్షుడు యన్. సత్యరాజు,కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.హరి, ఉపాధ్యక్షులు యన్. పాలయ్య,కార్యదర్శులుబీ పి.శ్యామ్ ప్రవీణ్, బి. ప్రవీణ్ కుమార్,కోశాధికారి కె.శివకుమార్ కమిటీ సభ్యులు ఐ.చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్లో వరి తో పాటు అన్ని పంటలు సాగు చేయుటకు సాగునీరు ఇచ్చేలా ఐఏబి సమావేశంలో తీర్మానం చేయాలి.

**ఆళ్లగడ్డ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిసెంబర్ 2 మంగళవారం జరుగు ఐఏబి సమావేశంలో పాల్గొనే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు అంతా కలిసి నంద్యాల జిల్లాలోని అన్ని సాగు నీటి ప్రాజెక్టుల కింద రబీసీజన్లో వరి పంట వేసుకునుటకు అవసరమైన సాగునీరు ఇచ్చే విధంగా సమావేశంలో తీర్మానం చేసి జిల్లా రైతాంగానికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ .రాజశేఖర్ రాజశేఖర్ , టి.రామచంద్రుడు జిల్లా సహాయ కార్యదర్శి కే. సురేష్, శ్రీనివాస రెడ్డి ప్రభుత్వాన్ని ప్రకటన ద్వారా ఆళ్లగడ్డలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాలు తుఫాను వల్ల నంద్యాల జిల్లాలో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన వరి, మొక్కజొన్న, మినుము, ఉల్లి, అరటి , బొప్పాయి లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిని దిగుబడి బాగా పడిపోయింది. అందువల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే డిసెంబర్ రెండో తేదీన జరగబోవు ఐఏబి సమావేశంలో రెండో పంట వరితో పాటు అన్ని పంటలు సాగు చేసుకొనుటకు అవసరమైన సాగునీరు జిల్లాలోని తెలుగు గంగ, కేసీ కెనాల్, ఎస్ ఆర్ బి సి, మైనర్ ఇరిగేషన్ చెరువులు, సిద్దాపురం చెరువు నింపడం వల్ల జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పంటలు పండించుకోవడానికి అనువుగా సాగునీటి విడుదల చేసే విధంగా తీర్మానం చేయాలని అధికార యంత్రాంగానికి వారు విజ్ఞప్తి చేశారు.




# ప్రజావైద్యుడు, మైదుకూరు మున్సిపల్ మాజీ చైర్మన్ డా రంగ సింహ మృతికి రెడ్య సంతాపం

నీతి,నిజాయితీ, నిబద్ధత కు పర్యాయ పదం డా॥ఎరంగ సింహ అని కొనియాడిన రెడ్యం

**డిసెంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు పట్టణానికి చెందిన ప్రముఖ ప్రజా వైద్యులు, మైదుకూరు మున్సిపాలిటీ మొదటి చైర్మన్ డా॥ఎచక్రవరం రంగ సింహ(80) అనారోగ్యంతో మరణించారు. మైదుకూరు లోని డా॥ఎరంగ సింహ స్వగృహం లో ఆయన మృత దేహం పై సోమవారం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్య వెంకట సుబ్బారెడ్డి పూల మాల వేసి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. నీతి, నిజాయితీ, నిబద్ధత కు డా॥ఎరంగ సింహ పర్యాయ పదం అని, రోగులు అర్థ రాత్రి, అపరాత్రి వచ్చినా వారికి అందుబాటులో ఉన్న ప్రజా వైద్యుడు, గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చిర కాలంగా వారి కుటుంబ నాకు ఆప్తులుగా ఉండే వారన్నారు. మున్సిపల్ చైర్మన్ గా డా॥ఎరంగ సింహ పోటీ చేసినప్పుడు ఆయన గెలుపు కోసం ప్రతి వార్డులో గడప గడపకు వెళ్ళి ప్రచారం చేశానని రెడ్యగుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యాన్ని, స్థైర్యాన్ని, మనోనిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ న్యాయవాది, ప్రముఖ న్యాయవాది వెల్లాల జ్వాలా నరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# దిత్వా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..





వర్షంలో సైతం జోరుగా హుషారుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ..

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో , మన్నేటి వెంకటరెడ్డి, అన్న సూచనలతో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లు అందజేస్తాం.

మట్ల బ్రదర్స్..

**ఉదయగిరి డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్ వెంకట్)**ఉదయగిరి గొల్లపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మట్ల.లక్ష్మయ్య.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.లిదిత్వా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ....ఒకవైపు జోరుగా వర్షం కురుస్తున్న మరోవైపు, మన ఫౌండేషన్ అది నేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి సూచనలతో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్న పిలుపుతో వర్షం సైతం లెక్కచేయకుండా జోరుగా హుషారుగా. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు,సోమవారం మండల కేంద్రమైన ఉదయగిరిలో గొల్లపాలెం పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను అందజేశామని ప్రభుత్వ ఉద్యోగి కంటే ముందుగా వృద్ధులైన వారికి వితంతులకు, వికలాంగులకు అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించడం జరుగుతుందని, ఉదయగిరి అభివృద్ధి శాసన సభ్యులు కాకర్ల సురేష్ కే సాధ్యమని, మట్ల లక్ష్మయ్య అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వృద్ధులకు మహిళలకు వితంతువులకు నాలుగు వేల రూపాయలు పెంచిన ఘనత దక్కుతుందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం భాగంగా గ్రామంలో ఇంటి వద్దకే వచ్చి, పెన్షన్ పంపిణీ చేశారు. చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, పెన్షన్స్ ను సకాలంలో



అందుతుందా ఎంత వస్తుంది మీ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి మట్ల లక్ష్మయ్య టిడిపి నేతలు సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




**బద్వేల్ డిసెంబరు 1 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తొట్టిగారిపల్లె నందు డాక్టర్ జి రాజేష్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఆరోగ్యము నా హక్కు పూర్తిగా ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఎంతైనా ఉన్నదని హెచ్ఐవి ఎయిడ్స్ సోకిన వారిని, గోప్యంగా ఉంచబడునని ఐరిస్క్ ఏరియాను గుర్తించి ఇన్ఫెక్టెడ్ అయినటువంటి సిరంజీలు బ్లడ్ మొదలగు వాటిని గురించి ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని సచివాలయం లో ఏరియా నందు ఐరిస్క్ గ్రూపులో గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా వారికి పూర్తిగా హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కల్పించారు. అనంతరము ర్యాలీలు పురవీధులలో జరిపి హెచ్ఐవి ఎయిడ్స్కు నివారణ ఒకటే మార్గం కావున ప్రజలు అందరూ ఆరోగ్య విద్య ద్వారా బోధించి నివారణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభు ప్రసాద్ కమిటీ హెల్త్ఆఫీసర్ కె చంద్రావతి సమాజం ఆరోగ్య అధికారులు ఆశా కార్యకర్తలు ప్రైమరీ హెల్త్ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ ఎస్ ఎం ఫాజిల్



**పోడూరు, డిసెంబర్ 1,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోడూరు మండల తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామంలో సోమవారం ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రంలో కూటమి కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్.తరుణ సాయి ఆధ్వర్యంలో ర్యాలీ ఏర్పాటు.




**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివ శంకర్.** నేడు కుందుర్పి మండలంలోని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ తరుణ సాయి మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జ్ లెక్చరర్ వాసు,అధ్యాపక బృందం కుందుర్పి మండల పోలీస్ స్టేషన్ ఆఫీసర్ ఎస్సై నగేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛంద సంస్థ రిడ్స్ వారి ఆధ్వర్యంలో కుందుర్పి గ్రామం నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ నందు ప్రజలకి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఎయిడ్స్ బారిన పడకుండా తీసుకోవలసిన చర్యలు గురించి వివరిస్తూ మానవహారం నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది రిడ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆశా వర్కర్లు,విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## రాహుల్ సామాజిక సేవా సంస్థ వృద్ధాశ్రమం లోని వృద్దులకు కళ్ళు పరీక్షలు

౨- జోగాడ ఉమామహేశ్వరరావు.



**పోడూరు, డిసెంబర్1,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్).** పాలకొల్లు వారాహి ఆప్టికల్స్ అధినేత ధనలక్ష్మి రాహుల్ సామాజిక సేవా సంస్థ వృద్ధాశ్రమం లోని వృద్దులకు సోమవారం కళ్ళు పరీక్షలు చేయించారు. పరీక్షలు ఆనంతరం కొంతమందికి కళ్ళ జోళ్ళు పడతాయిని వారికి కొద్ది రోజుల్లోనే ఆ కళ్ళ జోళ్ళు సమకూరుస్తామని ఆమె తెలిపారు. రాహుల్ సామాజిక సేవా సంస్థ జోగాడ ఉమామహేశ్వరరావు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,

కరుణం రామ్మోహన్ చౌదరి.



**కంబదూరు డిసెంబర్: 1 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని కోటగుడ్డం గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సోమ వారం లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కరుణం రామ్మోహన్ చౌదరి, అనంతరం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు గురించి ప్రజలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

# ప్రభుత్వ స్థలాలను ధారాధత్వం చేస్తున్న ప్రొద్దుటూరు ఎమ్మెల్యే

- మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి ఎద్దేవా



**డిసెంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని మున్సిపల్ పెట్రోల్ బంక్ ప్రక్కన గతంలో రాజన్న క్యాంటీన్ వున్న స్థలం దాదాపు 40 కోట్ల రూపాయలు విలువ చేస్తుందని, ఈ స్థలాన్ని ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా రిజిస్టర్ ఆఫీసుకు ధారాదత్తం చేయాలని ఎమ్మెల్యే చూస్తున్నారని వివరించారు. ఈ అంశం ఇటీవలి కౌన్సిల్ అత్యవసర సమావేశంలో అజెండా లో 3వ అంశం అని తెలిపారు. గతంలో కూడా ఈ స్థలం వెనుక వైపున ప్రస్తుతం ఇస్కాన్ మందిరం వున్న మున్సిపల్ స్థలం దాదాపు 1.15 ఎకరాల విస్తీర్ణంలో వుందని, జూటూరు కళాక్షేత్రం నడిచేదని, ఈ స్థలాన్ని కూడా గతంలో ఇదే వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే గా వుండి తాము నిర్వహించలేమని టిటిడి వారికి అప్పగించారని, ఈ విధంగా ప్రజలకు సంబంధించిన మున్సిపల్ ఆస్తిని ఇతరులకు కేటాయించడం వలన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం కూడా గతంలో రాజన్న క్యాంటీన్ వున్న స్థలంలో రూములు ఏర్పాటు చేసి లీజ్ కు ఇస్తే మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని స్పష్టం చేశారు. రిజిస్టర్ ఆఫీసుకు కావాలంటే రెవిన్యూ స్థలాన్ని కేటాయించాలని సూచించారు. అదేవిధంగా కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ రవిచంద్రా రెడ్డి ప్రవర్తించిన తీరు సరికాదన్నారు. సిసి ని అనవసరంగా ఎందుకు మరో సెక్షన్ కు మార్చారని ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి ప్రశ్నిస్తే ఆయన సమాధానం ఇచ్చిన తీరు సక్రమంగా లేదని ఆరోపించారు. అదేవిధంగా ఆయన అవగాహనా రాహిత్యం కారణంగా కౌన్సిల్ సమావేశం ఇంతవరకు ఏ ఒక్కటీ సక్రమంగా నిర్వహించలేదని తెలిపారు. అజెండా లో ఎక్కడా బడ్జెట్ గురించి ప్రస్తావించలేదని కేవలం గత అక్టోబరు నెలలో ఆదాయ, వ్యయాలనే ప్రస్తావించారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుమారుడు నంద్యాల కొండారెడ్డి ఆ కౌన్సిల్ సమావేశం జరపరాదని కమిషనర్ రవిచంద్రారెడ్డి కి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటంతోనే కమిషనర్ ఆ విధంగా ప్రవర్తించారన్నారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కూడా కమిషనర్ పిలవగానే సభ నుండి టిడిపి కౌన్సిలర్లతో కలిసి బయటికి వెళ్లడం చూస్తే ఆయన ఆరోగ్య స్థితి సక్రమంగా లేన్నట్లు వుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం కొండారెడ్డి ఆదేశాలతో సమావేశం రద్దు చేసే యత్నం కమిషనర్ చేశారని, లేని పక్షంలో కొండారెడ్డి తనకు సంబంధం లేదని ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మరో మున్సిపల్ వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్, వైసీపీ యువ నాయకులు మోడెం సందీప్ పాల్గొన్నారు.

# వరల్డ్ ఎయిడ్స్ డే అవగాహన ర్యాలీ





**పోడూరు, డిసెంబర్ 1,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఏ.ఎస్.ఎన్.ఎం. కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ, యువతలో ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమని, దానికి సంబంధించిన అపోహలను తొలగిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించవలసిందిగా పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ, ఎయిడ్స్ నివారణకు సంబంధించి జాగ్రత్తలు, సురక్షిత జీవన శైలులు, పరీక్షల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎన్ఎస్ఎస్ బాధ్యతల్లో ఒకటని తెలిపారు. ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై ప్రధాన రహదారుల గుండా సాగి, ప్రజలకు "ఎయిడ్స్ అవగాహనే రక్షణ", "జ్ఞానం రక్షణకు ఆయుధం", "ఓపిక, అవగాహన, సహకారం" వంటి నినాదాలతో చైతన్యం కల్పించింది. విద్యార్థులు ప్లకార్డులు, పోస్టర్ల ద్వారా సామాజిక బాధ్యతను చాటారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ పి జోష్నా ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష లేకుండా సమాన హక్కులు, గౌరవం ఇవ్వాలనీ, సమాజం వారి పట్ల మానవతా దృక్పథం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ కె భద్రాచలం, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యామిని,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, ఇతర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ ఛైర్మన్ స్థాయికి మించి మాట్లాడడం బాధాకరం

- టిడిపి కౌన్సిలర్లు



**డిసెంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి స్థాయికి తగ్గట్లు హుందాగా వ్యవహరించాలని, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వయస్సుకు కూడా గౌరవం ఇవ్వకుండా ఏకవచనంతో మాట్లాడటం, ఆయనకు మతి భ్రమించిందని మాట్లాడటం సబబు కాదన్నారు. కానీ ఎమ్మెల్యే కు కాకుండా ఓటమి చెందిన వైసీపీ నాయకులకే అని వివరించారు. తాము కూడా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ని చూసి హుందాగా వ్యవహరిస్తున్నామని వివరించారు. కమిషనర్ సిసి ని సస్పెండ్ చేస్తే ఎస్సీ అని సస్పెండ్ చేశారని వ్యాఖ్యానించారని, ఉద్యోగుల కులం విషయాలు ఎక్కడైనా ప్రస్తావిస్తారా అని ప్రశ్నించారు. అభివృద్ధి నిరోధకులు ఎవరో వైసీపీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని తెలిపారు. రోడ్ల పై రోడ్డు, కాల్వల పై కాల్వలు వేసి మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులను భ్రష్టు పట్టించలేదా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ లో డబ్బు దోచుకోవడం బంగారు రెడ్డే నేర్పారని, అటువంటి వ్యక్తి ప్రొద్దుటూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేసినట్లు మాట్లాడటం, సిబ్బంది పై కపట ప్రేమ చూపడం సిగ్గు చేటన్నారు. ప్రజలు వైసీపీ నాయకుల గురించి తెలిసే గత ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి రిజిస్టర్ ఆఫీసుకి సంబంధించి మున్సిపల్ స్థలం కేటాయించారని, పట్టణ ప్రజల కోసమే ఈ పని చేశారే కానీ ఆయన స్వలాభం కోసం కాదనీ వివరించారు. కూరగాయల మార్కెట్ ను అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ లో ఏర్పాటు చేసి వైసీపీ వారు డబ్బు దండుకున్న చందంగా ఎమ్మెల్యే వ్యవహరించలేదని స్పష్టం చేశారు. ప్రమాణాలు ప్రమాణాలు అని మాట్లాడే బంగారు రెడ్డి నందం సుబ్బయ్య హత్య కేసు విషయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా?అని సవాల్ విసిరారు. అసలు కమిషనర్ కౌన్సిల్ సమావేశం నుండి బాయ్ కాట్ చేయడానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డికి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. కొండారెడ్డి గురించి బురదజల్లే వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలిపారు. ఆయన వ్యక్తిత్వం గురించి తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. అనంతరం ప్రొద్దుటూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ కౌన్సిల్ లో గతం నుండి చైర్మన్, మెజారిటీ వైసీపీ దే అని, అజెండా లో ఎమ్మెల్యే కార్యకలాపాలు చేయాలని ప్రతిపాదిస్తే అడ్డుకునేది ఎవరో ప్రజలు గమనించాలన్నారు. వర్షాల కారణంగా కాల్వలోని నీరు రోడ్లపైకి రాకుండా ఎమ్మెల్యే పనులు చేయించాలని చూస్తే అడ్డుకుంటారని విమర్శించారు. శనివారం కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే 3:30 కు వెళ్తే... వైస్ చైర్మన్ బంగారు రెడ్డి కోసం చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు కూడా ఆలస్యంగా సమావేశానికి రావడం బాధాకరమన్నారు. మున్సిపాలిటీ లో వారి బలం వున్న కారణంగా మున్సిపాలిటీలో తిష్ట వేసి ఇబ్బంది చేస్తున్నారని వివరించారు. కమిషనర్ తనకు తెలియకుండా అజెండాలో పలు అంశాలు చేర్చారని బాయ్ కాట్ చేస్తే అతనిని వైసీపీ నాయకులు అసభ్యతరంగా మాట్లాడారని గుర్తు చేశారు. 10వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవిని చూసి మహిళలు సిగ్గు పడుతున్నారని, అసలు వార్డులో అభివృద్ధి చేసిందేమీ లేదని, గరిశపాటి చేసిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. నిర్మలా బేకరీ వద్ద వేసిన రోడ్డు పైన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు కానీ, చైర్మన్ కానీ, వైస్ చైర్మన్లు చెప్పులు లేకుండా నడవగలరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిలానీ బాష పాల్గొన్నారు.

# ఏలేశ్వరం టౌన్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**కాకినాడ జిల్లా డిసెంబర్: 1 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీ అయిదో వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పాల్గొన్నారు.కూటమి పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేపట్టారు.నూతనంగా మంజూరైన పెన్షన్లను ఆయా లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా అందించారు. ఇటీవల మృతి చెందిన పసుపులేటి బాబ్జి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి,దయనీయ స్థితిలో ఉన్న ఆమెకు 50 కేజీలు బియ్యం అందించి ఆమెకు అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,నగర పంచాయతీ నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి,వైస్ చైర్మన్ మసిరపు బుజ్జి, కౌన్సిలర్లు పెంద్ర శ్రీను,ఎండగుడి నాగబాబు,కోనాల వెంకట రమణ, లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్, ఏలేశ్వరం సిహెచ్సి చైర్మన్,వైస్ చైర్మన్లు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, కూటమి నాయకులు కరణం సుబ్రమణ్యం ,గాబు



సుభాష్, గట్టెం వెంకట రమణ,రెడ్డి రాజు,రుచి రమేష్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంబాసిడర్స్ ఆఫ్ క్రైస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**డిసెంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరులోని ధర్మల్ రోడ్డులో ఉండే విశ్వప్రేమ వృద్ధాశ్రమంలో 2025 డిసెంబర్ 1వ తేదీ సోమవారం అంబాసిడర్స్ ఆఫ్ క్రైస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వృద్ధులకు కమిటీ పెద్దలు స్వయంగా భోజనం వడ్డించారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ నక్కోళ్ల బాలు, వైస్ ప్రెసిడెంట్ వినయ్, సెక్రటరీ పీ టీ శామ్యూల్, జాయింట్ సెక్రటరీ స్వరూప్, ప్యానెల్ మెంబర్ సునీల్ మెంబర్స్ గోన కాలేబు,డేవిడ్, ఉదయ్, విజయ్ భాస్కర్, రమేష్, మాలే కాలేబు సునీల్ కుమార్ రూఫస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన భారతీయ చట్టాలు-అవగాహన కార్యక్రమం



**పోడూరు, డిసెంబర్ 1,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**ఆద్దేపల్లి సత్య నారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లు నందు తెలుగు, రాజనీతి శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నూతన భారతీయ చట్టాలు పై సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .కళాశాల ప్రిన్సిపాల్ డా టి రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పాలకొల్లు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై జి పృథ్వీ ముఖ్య అతిధిగా హాజరై బ్రిటిష్ వాళ్ళు ఏర్పరిచిన చట్టాల స్థానంలో భారతీయ న్యాయ సంహిత లు 2024 నుండే అమలౌతున్నాయని వాటిని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాటి సమాజానికి అవసరమైన శిక్షా స్మృతులను మార్చి ఈనాటి సమాజానికి అవసరమైన శిక్షా స్మృతులను పొందు పర్చటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ , ఐక్యూఏసి కోఆర్డినేటర్ కె భద్రాచలం,తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి ,అసిస్టెంట్ సబ్ ఇనిస్పెక్టర్ మరులింగం,ఇతర అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు భరోసానిస్తున్న పెన్షన్లు



**బద్వేల్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి తొలి ప్రాధాన్యత కల్పిస్తూ పేదలకు భరోసా కల్పించేందుకే పెన్షన్ల ప్రక్రియ చేపట్టిందని బద్వేల్ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం బద్వేల్ పట్టణ పరిధిలోని ముడకలవారి పల్లె లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే పలువురు లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తుందని, ఇది పేదల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నిబద్ధతకు ఇది నిదర్శనం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి, స్టేట్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, ఎల్ఎస్పి డామ్ చైర్మన్ వెంకట రమణ రెడ్డి, శంకర్ రెడ్డి, గంగిరెడ్డి, రామిరెడ్డి, జై సుబ్బారెడ్డి, పాటూరి సుబ్బారెడ్డి, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, వంకల శ్రీనివాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డిసెంబర్ 11 న సిపిఐ పార్టీ శత వసంతాల వేడుకలు విజయవంతం చేయండి.





**కళ్యాణదుర్గం ఇంఛార్జి మంజునాథ్ బీ డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి).** డిసెంబర్ 11న అనంతపురం నగరంలోని లలిత కళ పరిషత్తులో జరుగు సిపిఐ శత వసంతాల వేడుకలకు సెట్టూరు మండలంలోని కమ్యూనిస్టు పార్టీ యోధుల కుటుంబాలు కామ్రేడ్ చెట్ల రుద్రప్ప, కామ్రేడ్ తిప్పారెడ్డి, కామ్రేడ్ కాసింఖాన్, కామ్రేడ్ చెనక్కాయ లింగప్ప, కామ్రేడ్ ఎం అనుమప్ప కామ్రేడ్ వీరభద్రప్ప,కనుకూరు పెద్ద హనుమంతప్ప, కామ్రేడ్ అయ్యగార్లపల్లి పప్పు శెట్టి,ముచ్చర్లపల్లి హనుమంతప్ప, కామ్రేడ్ ఓబయ్య తదితర కుటుంబాలను సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు సెట్టూరు మండల కార్యదర్శి తిమ్మ రాయుడు సీనియర్ నాయకులు ఉప్పర సీనప్ప మాజీ మండల కార్యదర్శి జయరాములు,ఆర్ఎంపి జయరాములు తదితరులు కలిసి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఐ వంద సంవత్సరాల వేడుకల కమ్యూనిస్టు పార్టీ యోధుల కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



# ఎవరూ ఊహించి ఉండరు..

**మోహన్ లాల్ దృశ్యం 3 థియాట్రికల్, డిజిటల్ రైట్స్ ఎంతో తెలిస్తే షాకవ్వాల్సిందే!**

మాలీవుడ్‌లో తెరకెక్కి.. పలు భాషల్లో విడుదలై టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన చిత్రాల్లో ఒకటి దృశ్యం మలయాళంలో క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన ఈ మూవీకి జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించాడు. ఈ ఫ్రాంచైజీలో దృశ్యం 3 కూడా వస్తోన్న విషయం తెలిసిందే. మోహన్ లాల్ మీనా లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా సెట్స్‌పై ఉండగానే ఈ చిత్రం థియాట్రికల్, డిజిటల్ రైట్స్ విషయంలో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. దృశ్యం 3 థ్రియాట్రికల్, డిజిటల్ రైట్స్ కలిపి ఏకంగా రూ.350 కోట్లు పలికాయని మాలీవుడ్ సర్కిల్ సమాచారం. ఇప్పటివరకు ఇదే టాప్ ఫిగర్ కాగా.. మలయాళ ట్రేడ్ ఎనలిస్టులు ఎవరూ కూడా ఊహించని విధంగా రికార్డు స్థాయిలో రైట్స్ అమ్ముడుపోయి అరుదైన ఫీట్ నమోదు చేసింది దృశ్యం 3. జార్జ్‌కుట్టీ (మోహన్ లాల్ పాత్ర) ఫ్యామిలీ చుట్టూ తిరిగే కథతో తెరకెక్కిన దశ్యం ఫ్రాంచైజీలో వచ్చిన రెండు పార్టులు ఇప్పటికే బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని తెరకెక్కిస్తోంది. మరి మూడో పార్టు బాక్సాఫీస్‌ను ఏ స్థాయిలో షేక్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. దృశ్యం కథ తెలుగు, తమిళం, హిందీతోపాటు వివిధ భాషల ప్రేక్షకులకు కూడా బాగా కనెక్ట్ అయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే తెలుగులో వెంకటేశ్, హిందీ, తమిళం, కన్నడ భాషల్లో రీమేక్ అయి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది.

## ఓటీటీలో వరుణ్ సందేశ్ ఎంట్రీ.. వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



కొత్తబంగారు లోకం హీరో వరుణ్ సందేశ్ ఓటీటీలో ఎంట్రీ ఇస్తున్నాడు. ఇతడు ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ వెబ్ సిరీస్ 'నయనం'. ఈ సిరీస్ జీ5లో డిసెంబర్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సైకో థ్రిల్లర్‌ను స్వాతి ప్రకాశ్ డైరెక్ట్ చేశారు. మనుషుల్లోని నిజ స్వభావానికి, ఏదో కావాలని తపించే తత్వానికి మధ్య ఉండే సున్నితమైన అంశాలను ఇందులో చూపించారు. సోమవారంనాడు ఈ సిరీస్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. డాక్టర్ నయన్ పాత్రలో వరుణ్ సందేశ్ కనిపించనున్నాడు. తన పాత్రలోని డార్క్ యాంగిల్, సైకలాజికల్ సంక్లిష్టతను ఇందులో ఆవిష్కరించారు. ఈ వెబ్ సిరీస్‌లో ఆరు ఎపిసోడ్స్ ఉండనున్నాయి. ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తోన్న వరుణ్ సందేశ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నటుడిగా నాకు ఇది సరికొత్త ప్రయాణం. ఇప్పటి వరకు చేయనటువంటి విభిన్నమైన పాత్రలో డాక్టర్ నయన్‌గా కనిపించబోతున్నాను. పోస్టర్ గమనిస్తే నా పాత్రలో ఇంటెన్సిటీ అర్థమవుతుంది. ఓటీటీలో యాక్ట్ చేయటం వల్ల ఇలాంటి పాత్రలో డెప్త్‌ను మరింతగా ఎలివేట్ చేసినట్లయింది అని పేర్కొన్నాడు.



# తమన్నా చేతికి మరో బిగ్ ఆఫర్

## ఆ బయోపిక్‌లో కీలక పాత్ర!

నటి తమన్నా భాటియా వరుసగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విభిన్నమైన పాత్రలతో జోరు మీద ఉన్నారు. ఇటీవల ఓదెలా 2లో శక్తివంతమైన పాత్రతో, అలాగే అజయ్ దేవగన్ నటించిన రైడ్ 2లో ఆకట్టుకునే రోల్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆమెకు ఇప్పుడు మరో బిగ్ ఆఫర్ వచ్చినట్టు చిత్ర పరిశ్రమలో టాక్ నడుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ..వీ. శాంతారాం జీవితకథ ఆధారంగా బయోపిక్ రూపొందించనుండగా, అందులో తమన్నా ఒక ముఖ్య పాత్రలో కనిపించబోతున్నారు. అందులో ఆమె, శాంతారం భార్య అయిన ప్రముఖ నటి సాంధ్య పాత్రను పోషించనున్నట్లు చెప్పుకుంటున్నారు. హిందీ, మరాఠీ సినిమాల్లో సాంధ్య ఓ ప్రముఖ నటి. వీ. శాంతారాం దర్శకత్వంలో ఆమె నటించిన అనేక చిత్రాలు అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. అందువల్ల సాంధ్య పాత్ర ఈ బయోపిక్‌లో అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నారు. ఈ బయోపిక్‌కు "చిత్రపతి వీ. శాంతారాం" అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ చతుర్వేది వీ. శాంతారాం పాత్రలో నటించనున్నాడు. ఆయన కెరీర్‌లో ఇది భిన్నమైన, ప్రతిష్టాత్మక పాత్ర అవుతుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. ఈ చిత్రాన్ని 'నాటసామ్రాట్' సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలు, పాత్రల లోతును చూపడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం దృష్ట్యా ఈ సినిమా కూడా ప్రత్యేకంగా నిలవొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కథ విన్న వెంటనే తమన్నా ఈ పాత్రపై ఆసక్తి చూపి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా పాత్రలు ఎంపికకి కొత్త ప్రాధాన్యం ఇస్తున్న ఆమెకి, ఈ పాత్ర మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని సమాచారం. సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభంకానుంది. వీ. శాంతారాం సినీరంగానికి చేసిన సేవలు, ఆయన వినూత్న ప్రయోగాలు, వ్యక్తిగత జీవితం ఇలా ఎన్నో అంశాలను ఈ బయోపిక్‌లో చూపించనున్నారు. ఈ చిత్రం బాలీవుడ్‌లో మరో ప్రతిష్టాత్మక బయోపిక్‌గా నిలుస్తుందని, అలాగే తమన్నా నటనకు కొత్త మైలురాయి అవుతుందని అభిమానులు, ఫిల్మ్ సర్కిల్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

# మొన్న ధనుష్.. ఇప్పుడు అయ్యర్.. నెక్ట్స్ ఎవరు?



'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మృణాల్ ఠాకుర్.. తర్వాత టాలీవుడ్‌లో మరో రెండు సినిమాలు చేసింది. అనంతరం పూర్తిగా హిందీపై ఫోకస్ పెట్టింది. ఎప్పటికప్పుడు ఏదోలా సోషల్ మీడియాలో ఈమె గురించి చర్చ నడుస్తూనే ఉంటుంది. తాజాగా ఈమె.. టీమిండియా క్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌తో డేటింగ్‌లో ఉందనే రూమర్స్ వచ్చాయి. ఇవి మృణాల్ వరకు చేరడంతో క్లారిటీ ఇచ్చింది. 'ఇలాంటి రూమర్స్ వినడానికి చాలా కామెడీగా ఉంటాయి. వాళ్లు వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నేను నవ్వుకుంటాను. ఉచితంగా చేసే పీఆర్ స్టంట్స్ ఇవి' అని మృణాల్ తనపై వస్తున్న డేటింగ్ వార్తల్ని కొట్టిపారేసింది. గతంలో తమిళ హీరో ధనుష్‌తోనూ ఈమె డేటింగ్ చేస్తుందనే వార్తలు రాగా.. అతడు తన స్నేహితుడు మాత్రమేనని చెప్పుకొచ్చింది. మరి నెక్ట్స్ ఏ సెలబ్రిటీతో మృణాల్ డేటింగ్ అని వార్తలొస్తాయో చూడాలి? ఈ ఏడాది హిందీలో పలు చిత్రాలతో వచ్చిన మృణాల్.. వచ్చే ఏడాది తెలుగు, హిందీ మూవీస్‌తో రాబోతుంది. అడివి శేష్ 'డకాయిట్'లో ఈమె హీరోయిన్‌గా చేస్తోంది. ఇది వచ్చే ఏడాది మార్చిలో రానుందని ఇదివరకే ప్రకటించారు. అలానే అల్లు అర్జున్-అట్లీ కాంబోలో తీస్తున్న సినిమాలోనూ ఈమె ఒక హీరోయిన్ అని అంటున్నారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు.

# స్పిరిట్ కోసం సందీప్ సరికొత్త స్కెచ్.. కరీనా ప్లేస్‌లో గ్లామర్ డాల్‌ని దింపుతున్నాడా?




'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి ట్రెండ్ సెట్టింగ్ చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. వివేక్ ఒబెరాయ్ ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో కీలకమైన నెగటివ్ షేడ్స్ ఉన్న ఓ ముఖ్యమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ కాజోల్‌ను సంప్రదించినట్టు సమాచారం. మొదట ఈ పాత్రను బాలీవుడ్ స్టార్ కరీనా కపూర్ ఖాన్ చేయాల్సి ఉన్నా, కొన్ని కారణాల వల్ల ఆమె 'స్పిరిట్' నుంచి తప్పుకున్నారని టాక్. దాంతో ప్రత్యామ్నాయంగా కాజోల్‌ను తీసుకోవాలని చిత్రబృందం భావించినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. 1992లో 'బెఖుడి' ద్వారా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన కాజోల్, దక్షిణాది భాషల్లో చాలా అరుదుగానే నటించింది. ధనుష్‌తో నటించిన 'వి ఐ పి 2' లో విలన్ పాత్రలో కనిపించి ఆకట్టుకుంది. ఇప్పుడు 'స్పిరిట్' ద్వారా ఆమెకు టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది. ఇక 'స్పిరిట్' షూటింగ్ ఇప్పటికే హైదరాబాద్‌లో ప్రారంభమైంది. కీలక సన్నివేశాల్లో ప్రభాస్ పాల్గొన్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది. తన కెరీర్‌లో మొదటిసారిగా ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నందున అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. కొత్త లుక్, కొత్త బాడీ లాంగ్వేజ్‌తో ప్రభాస్ కనిపించబోతున్నారని సమాచారం. గత కొన్ని నెలలుగా సౌత్ కొరియా యాక్షన్ స్టార్ డాన్ లీ ('షాంగ్-చీ' ఫేమ్) 'స్పిరిట్'లో నటించబోతున్నాడనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. అభిమానులు దీనిపై క్లారిటీ కోరుతున్నా, సందీప్ రెడ్డి వంగా ఈ వార్తపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయితే అంతర్జాతీయ నటీనటులు ఉంటారని మాత్రం టాక్ వినిపిస్తుంది. 'స్పిరిట్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి హాజరవడం పెద్ద చర్చకు దారి తీసింది. దీంతో ఆయన కూడా సినిమాలో ఒక కీలక అతిథి పాత్రలో కనిపించే అవకాశం ఉందని రూమర్స్ వస్తున్నాయి. ప్రభాస్ తండ్రి పాత్రలో చిరంజీవి నటిస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నా, దీనిపై పూర్తి క్లారిటీ లేదు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com